RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక


Website: prajabalam.in




హైదరాబాద్ | 12 డిసెంబర్ 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:162

# మొదటి దఫా ఎలక్షన్స్‌లో 84.28 పోలింగ్ నమోదైంది

## యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్




హైదరాబాద్ డిసెంబర్ 11 తెలంగాణలో తొలి విడత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు పోటెత్తారు. 45,15,141 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఫలితంగా మొదటి దఫా ఎలక్షన్స్‌లో 84.28 పోలింగ్ నమోదైంది. యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్ నమోదైంది. భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో అత్యల్పంగా 71.79 శాతం ఓటింగ్ రిజిష్టరైంది. ఆశ్చర్యంగా.. తొలి విడతలో మూడు సర్పంచి స్థానాలు లాటరీ ద్వారా తేలాయి.యాదాద్రి జిల్లా లక్ష్మక్కపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులకు 148 ఓట్లు వచ్చాయి. దాంతో, విజేతను తేల్చడం కోసం అధికారులు లాటరీ తీశారు. లాటరీలో బీఆర్ఎస్ అభ్యర్థి ఇండ్ల రాజయ్య సర్పంచ్‌గా ఎంపికయ్యారు.

మెదక్ జిల్లా టేక్మాల్ మండలం సూరం పల్లిలోనూ లాటరీ తప్పలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు సమానంగా 276 ఓట్లు వచ్చాయి. లాటరీ తీయగా బీఆర్ఎస్ బలపరిచిన మైలారం పోచయ్య సర్పంచ్ అయ్యారు.రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం చిన్న ఎల్కు చెర్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు 212 ఓట్లు వచ్చాయి. రీకౌంటింగ్‌లోనూ ఇద్దరికీ సమాన ఓట్లు రావడంతో అధికారులు.. టాస్ వేశారు. టాస్‌లో.. కాంగ్రెస్ అభ్యర్థి మరాఠి రాజ్‌కుమార్‌ను అదృష్టం వరించింది. ఇక రేగోడ్ మండలం కొండాపూర్‌లో ఒక్క ఓటు తేడాతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి బేగరి పాండరి గెలుపొందారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనం:

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్




పంచాయతీ ఎన్నికల 2025 తొలి విడతలో కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘనవిజయం సాధించడంపై టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలవడం, కాంగ్రెస్ ప్రభుత్వ విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పార్టీ తరఫున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు మహేష్ గౌడ్ తెలిపారు.

నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమని ఆయన తెలిపారు

గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం%-%అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని టీపీసీసీ అధ్యక్షుడు అన్నారు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. "సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి నినాదానికి ప్రజలు పట్టం కట్టారని.. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఘన విజయం దీనికి ప్రతీక," అని మహేష్ గౌడ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం ఆయన వ్యాఖ్యానించారు.

పంచాయతీ ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందని అన్నారు.

గ్రామీణ ప్రజలు అభివృద్ధి%-%సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవడం, నూతన తెలంగాణ రాజకీయ సంస్కృతికి సంకేతమని టీపీసీసీ చీఫ్ అభిప్రాయపడ్డారు.

ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని.. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మహేష్ గౌడ్ హామీ ఇచ్చారు.

పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

సర్పంచ్ ఎన్నికల తొలి విడత ఫలితాలు, ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై గ్రామీణ స్థాయిలో ఏర్పడిన అనుకూల వాతావరణానికి అద్దం పడుతున్నాయని, ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి మార్గదర్శకమని ఆయన ధృవీకరించారు.




ఢిల్లీ: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ను ఘనంగా నిర్వహించడంతో పాటు రాష్ట్రానికి రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వివిధ సంస్థలు ముందుకొచ్చిన నేపథ్యంలోముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని పార్లమెంట్‌లో కలిసి అభినందనలు తెలిపిన పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, సురేష్ షెట్కార్, డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎం. అనిల్ కుమార్ సీఎం వెంట మంత్రి వివేక్ వెంకట స్వామి ఉన్నారు.

# డిజిటల్ సేఫ్టీ"లో రోల్ మోడల్ గా తెలంగాణ...

"విజన్ 2047 డాక్యుమెంట్"లో కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్

పౌరుల భాగస్వామ్యంతోనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట

"ఎస్ సీ ఎస్ సీ కాంక్లేవ్ 2025" లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణను "డిజిటల్ సేఫ్టీ"లో దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగానే "తెలంగాణ రైజింగ్ విజన్ - 2047" డాక్యుమెంట్ లోనూ కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను పొందుపర్చామన్నారు. గురువారం హెచ్ఐసీసీ లో నిర్వహించిన "సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్ సీ ఎస్ సీ) కాంక్లేవ్ 2025"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... రోజుకో తరహాలో మోసాలకు పాల్పడుతూ సైబర్ నేరగాళ్లు సవాలు విసురుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాదిలో దేశవ్యాప్తంగా 265 మిలియన్లకు పైగా సైబర్ దాడులు జరిగాయన్నారు. తెలంగాణలోని కీలక రంగాలకు చెందిన సంస్థలు, కంపెనీలపై గతేడాది 17వేలకు పైగా రాన్సమ్ వేర్ దాడులు జరిగినట్లు ఓ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ అధ్యయనంలో తేలిందన్నారు. ఒక్క సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనే ఏడాది వ్యవధిలో రూ.800 కోట్లకు పైగా సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టడం వాస్తవ పరిస్థితికి నిదర్శనమన్నారు. ఇలాంటి తరుణంలో సాంప్రదాయ పోలీసింగ్ కాకుండా స్మార్ట్ పోలీసింగ్ అవసరమని గుర్తు చేశారు. పౌరుల భాగస్వామ్యంతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని వివరించారు. మోసం జరిగిన తర్వాత కాకుండా ముందే స్పందించి సైబర్ నేరగాళ్లను

కట్టడి చేసి వ్యవస్థ అవసరమన్నారు. కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ డేటా సిస్టమ్స్, రియల్ టైం మానిటరింగ్, ఓపెన్ ఇన్ఫర్మేషన్ లాంటి అధునాతన వ్యవస్థల ద్వారా తమ ప్రభుత్వం పౌరుల డిజిటల్ సేఫ్టీకి చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ... వారిని "వారియర్స్"గా తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ (హైదరాబాద్) లారా విలియమ్స్, ఏడీజీపీ చారుసిన్హా, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఎస్ సీ ఎస్ సీ సెక్రెటరీ జనరల్ రమేష్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## నాణేలు, వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ అగ్రభాగంలో నిలవాలి

వార్తా 2 లో



# ఏఐసిసి కార్యాలయాన్ని ముట్టడించిన బిసిలు .. అక్బర్ రోడ్ లో ఉద్రిక్తం

**రోల్ మోడల్ అంటే బిసిలను మోసం చేయడమేనా.. రాహుల్ గాంధీ**

**బిసిలను నయవంచన చేసిన రేవంత్ రెడ్డి ని కొనసాగిస్తే, ఆ కుట్రలో రాహుల్‌కు భాగస్వామ్యం ఉన్నట్టే**

**కాంగ్రెస్‌కు నిజాయితీ ఉంటే, 42 శాతం హామీని అన్ని ఎన్నికల్లో అమలు చేయాలి**

**కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీలను వెంటనే అమలులోకి తేవాలి**

**జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ డిమాండ్**



న్యూ డిల్లీ డిసెంబర్ 11 బీబిసిలకు "42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ " జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయాన్ని ముట్టడించారు. గురువారం బిసిలు పెద్ద సంఖ్యలో అక్బర్ రోడ్‌లోని ఏఐసిసి కార్యాలయానికి చేరుకుని ముట్టడి నిర్వహించారు.బిసి డిమాండ్ల నినాదాలతో ప్రాంతం మార్మోగింది.ముట్టడి కారణంగా అక్కడ ఉద్విగ్న పరిస్థితి నెలకొంది.బిసి నేతలు కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.ఈ సందర్భంగా బిసి నేతలు కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు.రోల్ మోడల్ అంటే బిసిలను మోసం చేయడమేనా, రాహుల్ గాంధీ"42 శాతం బిసి లకు అమలు చేశాం" అన్నారు మరి ఆ అమలు ఎక్కడ? దేశంలో కుల సర్వే చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని రాహుల్ చెప్పారు.ు మరి ఆ సర్వే లెక్కలు ఉన్నప్పటికీ బిసి రిజర్వేషన్లు తగ్గాయి ఎందుకు?అని ప్రశ్నించారు.మహారాష్ట్ర, బిహార్ ఎన్నికల్లో బిసి లను మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు మళ్లీ అదే తీరును కొనసాగిస్తోంది. బిసిలను నయవంచన చేసిన రేవంత్ రెడ్డి ని కొనసాగిస్తే, ఆ కుట్రలో రాహుల్‌కు భాగస్వామ్యం ఉన్నట్టే కాంగ్రెస్‌కు నిజాయితీ ఉంటే, 42 శాతం హామీని అన్ని ఎన్నికల్లో అమలు చేయాలి కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీలను వెంటనే అమలులోకి తేవాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా తెలంగాణలో బిసిలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి స్థానిక ఎన్నికలను నిర్వహిస్తున్న



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తప్పించాలని, బిసిలకు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం ద్వారా ఏఐసిసి తన నిజాయితీని రుజువు చేసుకోవాలని జాతీయ బిసిసంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు."42 శాతం బిసి లకు ఇస్తామని రెండేళ్లు డ్రామా నడిపారు. ఇప్పుడు చేతులెత్తేయడం మోసం, దగా, నయవంచన" అని అరుణ్ అన్నారు.రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు లేదని ఆయన పేర్కొన్నారు.బిసిల విషయంలో రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే వెంటనే రేవంత్ రెడ్డి ని తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇది ఆరంభం మాత్రమే. బిసిలను కాంగ్రెస్ మోసం చేసిన దానికి బాధ్యత తప్పదు" అన్నారు.జనవరిలో పెద్ద ఎత్తున జన సమీకరణతో 10 జనపథ్ వద్ద ముట్టడి చేస్తామని ప్రకటించారు.బిసిల డిమాండ్లు అమలయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు."రాష్ట్రంలో అధికారానికి రావడానికి బిసిలకు అనేక హామీలు ఇచ్చారు.అధికారంలోకి వచ్చాక తోండి చెయ్యి చూపారు. హామీలు అన్నీ తుంగలో తొక్కారు.ఇది ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడం వంటిదే.బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ భరతం పడతాం" అని అరుణ్ కుమార్ హెచ్చరించారు.

# గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి రెండోరోజున పెద్దఎత్తున సందర్శకులు




హైదరాబాద్, డిసెంబర్ 11 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లు, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను నేడు (గురువారం) పెద్ద ఎత్తున సాధారణ ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు సందర్శించారు. నేడు ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ఈ స్టాళ్లను దర్శించడానికి బారులు తీరారు.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమాలు "డిస్కవర్ తెలంగాణ: కల్చరల్ హెరిటేజ్ అండ్ నెక్స్ట్%-%జెన్ టూరిజం" అనే అద్భుతమైన సదస్సుతో ప్రారంభమైంది. వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ చరిత్ర, మ్యూజియం సంస్కృతి, పర్యాటక అభివృద్ధి, ఆహార సంస్కృతి తదితర విభిన్న కోణాల్లో విలువైన విశ్లేషణలను ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయిలో ఒక సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలను వీరు వివరించారు. ఈ సదస్సులో డా. మామిడి హరి కృష్ణ, బిరద్ రాజారామ్, పి. పద్మావతి, గోపీ బైల్లుప్పాల లు పాల్గొని మాట్లాడారు. అనంతరం, తెలంగాణ రైజింగ్- ఎంపవరింగ్ ఆల్, గ్రోవింగ్ టుగెదర్ అనే సదస్సులో ప్రముఖులు విద్యార్థులతో



సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని మరియు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలపై క్లుప్తంగా వివరించారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పెస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్, టూరిజం, ఎడ్యుకేషన్,,కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

# హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యం లో పేదలకు బ్లాంకెట్స్ పంపిణి



హైదరాబాద్ డిసెంబర్ 11 హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ సీఈవో , పోస్టినా ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి, పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో పి. జగదీష్ కుమార్, మూడు సంస్థల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా పొలిటికల్ వింగ్ ఆనంద్ మురళి లావణ్య మేడ్చల్ జిల్లాలో 50 బ్లాంకెట్స్ చలికి పంచడం జరిగినది.అలాగే ఉప్పరపల్లి అత్తాపూర్ ఏరియాలో 100 బ్లాంకెట్స్ సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని పంపిణీ చేయడం జరిగినదని డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమం లో పి. జగదీష్ కుమార్,జి. మధుకర్ గౌడ్, ఎం. ఆనంద మురళి, ఎం.లావణ్య బి. ప్రేమలత,ఎం.సావిత్రి,పి.కవిత,జి.శశి కుమారి, రూపా దేవి, రాజు,పి. ఉషారాణి, బి.నాగరాజు, సిహెచ్ .కళ, షరీఫ్ ఉన్నిసా, శేషు, లతా, జోస్ఫిన్, తడితరులు పాల్గోన్నారు.

# జల కాలుష్యంకి శాశ్వత పరిష్కారం అందించాలి

**హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ అండ్ సీవరేజ్ బోర్డ్ కు 133.5 కోట్లరూపాయల నిధులు మంజూరు చేయాలి**

**కేంద్ర జల శక్తి మంత్రివర్యులు సిఆర్ పాటిల్ ను కలిసిన ఎంపి ఈటల రాజేందర్**



న్యూ డిల్లీ డిసెంబర్ 11 బీజల కాలుష్యంకి శాశ్వత పరిష్కారం అందించాలని కోరుతు కేంద్ర జల శక్తి మంత్రివర్యులు సిఆర్ పాటిల్ ను మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ కలిసిన వినతి పత్రం సమర్పించారు.హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. బహుళ అంతస్తులు భవనాలు నిర్మించడం వల్ల జన సాంద్రత పెరిగింది. కానీ ఎప్పుడో నిర్మించిన మురుగునీటి పారుదల వ్యవస్థ మాత్రమే ఉండడం వల్ల నిత్యం డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో పాటు చెరువులలోకి, నదులలోకి ఈ మురుగు నీరు చేరటం వల్ల అవి కలుషితం అవుతున్నాయి. మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. కొత్తగా ఏర్పడుతున్న కాలనీలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. జల కాలుష్యం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం అందించాల్సిన అవసరం ఉంది. %National River Conservation Directorate (NRCD%) ద్వారా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ అండ్ సీవరేజ్ బోర్డ్ కు 133.5 కోట్లరూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు.

# రాష్ట్రంలో ఈనెల 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

హైదరాబాద్, డిసెంబర్ 11 : శీతాకాల విడిదిలో భాగంగా గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు.

రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, %+ఎవీజ% కమీషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ %జష్ట%. ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కర్టెన్ రైజర్ ఆవిష్కరణ పర్యాటక భవన్ లో బెలూన్ ఎగురవేత

హైదరాబాద్, డిసెంబర్ 11: తెలంగాణ ఫిలిం డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ఫెస్టివల్ కు సంబధించిన ప్రమోషన్ ఈవెంట్స్ మొదలుపెట్టారు. ఈ ఫెస్టివల్ కర్టెన్ రైజర్ ను బుధవారం సాయంత్రం టూరిజం ప్లాజాలో టూరిజం ఎండీ వల్లూరు క్రాంతి, ఫిలిం డెవెలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక కలసి ఆవిష్కరించారు. టూరిజం భవనం పై ప్రచార బెలున్ లను కూడా ఎగురవేశారు. ఏడువందల పైగా వివిధ దేశాల నుంచి సైతం వచ్చిన సినిమాల ప్రోమోను ప్రదర్శించారు.
ఈ సందర్భంగా టూరిజం డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ
హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రపంచ వేదికగా ఎదిగిందని, యూరప్ , అమెరికా వంటి దేశాల నుంచి సినిమాలు వచ్చాయని చెప్పారు. భారతదేశంతో పాటు వివిధ దేశాల నుంచి 700 కి పైగా చిత్రాలు రావడం హర్షించదగిన విషయమని అన్నారు. నూతనంగా ఫిలిం ఇండస్ట్రీలోకి వచ్చే యువతీ యువకులకు ఇదొక గొప్ప వేదిక అవుతుందనని ఆమె అన్నారు. అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ హైదరాబాద్ ఖ్యాతిని పెంచేలా ఉంటుందని పేర్కొన్నారు.
తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ఈ చిత్రోత్సవాన్ని నిర్వహించే దాదాసాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్ బృందాన్ని అభినందించారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభం నుండి వారు చేసిన అవిశ్రాంత కృషిని ఆమె ప్రశంసించారు. హైదరాబాద్‌లో అడ్వాన్స్ టెక్నాలజీతో రూపొందినిసిన ప్రసాద్స్ ఐమాక్స్‌లో ఈ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైన 60 మంది చిత్రనిర్మాతలందరికీ ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
దాదాసాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్ అధినేత, అంకురం దర్శకుడు ఉమా మహేశ్వర్ రావు మాట్లాడుతూ మూడు రోజుల పాటు షార్ట్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించి వదిలేయడం కాకుండా , తరువాత కూడా సినిమాలు పంపిన యువతతో, సినిమాలు చూసిన యువతతో ఒక అవగాహన సదస్సు నిర్వహిచేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. దీని ద్వారా సినిమాపట్ల ఆసక్తిగా ఉన్నారు అనేక అంశాలపై అవగాహన పెంచుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డీ సీ డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ మరో గ్రేటర్ పరిధి

విశాఖపట్టణం, డిసెంబర్ 11, విశాఖ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. జగన్ సర్కార్ విశాఖను పాలన రాజధానిగా ప్రకటించింది. కానీ ఎటువంటి అభివృద్ధి చేయలేదు. రుషికొండపై భవనాలు నిర్మించింది. కానీ అవి ఎందుకు నిర్మించిందో మాత్రం చెప్పలేదు. కూటమి ప్రభుత్వం అలా కాదు. విశాఖ నగరానికి పెద్ద ఎత్తున ఐటీ పరిశ్రమలను తెస్తోంది. మిగతా ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు అవుతున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. అనుబంధ పరిశ్రమలు సైతం పెద్ద ఎత్తున తరలివస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖ నగరాన్ని మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ తరహాలో బల్దియా చేయాలనుకుంటోంది. తాజాగా వివిధ నియోజకవర్గాల్లో ఉన్న 70 పంచాయితీలను మహా విశాఖ నగరపాలక సంస్థలు విలీనం చేసేందుకు నిర్ణయం తీసుకుంది.విశాఖ నగర ప్రస్థానం చూస్తే మాత్రం క్రమేపి ఎదుగుతూ వస్తోంది. అయితే వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టిపెట్టారు విశాఖపట్నం పై.. అయితే అది అభివృద్ధి పరంగా రాజకీయంగా తన ముద్ర చాటుకునేందుకు విశాఖను వేదికగా చేసుకున్నారు. ఎప్పుడు హడావిడితో నడిచేది వైసిపి హయాంలో విశాఖ నగరంలో. ప్రాంతీయ సమన్వయకర్తలతో పాటు వైసీపీ నేతల తాకిడి అధికంగా ఉండేది. దీంతో నగరవాసులు ఒక రకమైన ఆందోళన కనిపించేది. ఆ హడావిడి కి తగ్గట్టు ఎటువంటి అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు.. పైగా కొంతమంది వైసీపీ నేతలపై పెద్ద ఎత్తున భూకబ్జా ఆరోపణలు వచ్చాయి. ఆంధ్ర యూనివర్సిటీ భూముల్లో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ అప్పట్లో జరిగింది. ఈ పరిణామాల క్రమంలో విశాఖ ప్రజలు చాలా ఆందోళనకు గురయ్యారు. అభివృద్ధి జరగకపోగా నగరంలో ఈ గందరగోళ పరిస్థితులు ఏమిటి అని ఎక్కువమంది ప్రశ్నించారు.మొన్నటి ఎన్నికల్లో విశాఖలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రజల్లో ఉన్న ఆందోళన కారణం. దానిని గుర్తించింది కూటమి ప్రభుత్వం. ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా విశాఖను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం విశాఖలో ఉన్న ప్రాంతాలన్నింటినీ గ్రేటర్ పరిధిలోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఇటు భీమిలి, అటు గాజువాక, పెందుర్తి పరిధిలో ఉన్న అన్ని పంచాయితీలు గ్రేటర్లో విలీనం కానున్నాయి. ఇటీవల పంచాయతీలు చేర్పుల మార్పులకు సంబంధించి ప్రభుత్వం ఉన్న నిషేధాన్ని తొలగించింది. దీంతో టీడీపీ ఎమ్మెల్యేలు ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఇచ్చారు. పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ముందే ఈ 70 పంచాయితీలు గ్రేటర్ పరిధిలోకి రానున్నాయి. అయితే పరిస్థితి చూస్తుంటే మున్ముందు అటు విజయనగరం, ఇటు అనకాపల్లి పరిధిలో సైతం చాలా ప్రాంతాలు విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చి పరిస్థితి అయితే ఉంది. అదే జరిగితే గ్రేటర్ విశాఖ మరో బల్దియా కావడం ఖాయం.

# మళ్లీ గుడివాడ రాజకీయాల్లోకి నాని

విజయవాడ, డిసెంబర్ 11, మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడ రాజకీయాల్లోకి మళ్లీ ఎంట్రీ ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత క్రియాశీల రాజకీయ కార్యక్రమంలో ప్రత్యక్షమయ్యారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు.

గతంలో కోర్టు వాయిదాలకు.. ముందస్తు బెయిల్ షరతుల్లో భాగంగా పోలీస్ స్టేషన్లలో సంతకాలు పెట్టడానికి వచ్చి వెళ్లిపోయేవారు. కానీ ఈ సారి రాజకీయ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని, గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆ తర్వాత, వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు పునాదులు వేశారని కొడాలి నాని తెలిపారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి అయ్యాయన్నారు. మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని కానీ వాటిని పూర్తి చేయలేదన్నారు.

పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రను అడ్డుకోవాలంటే మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారని కొడాలి వివరించారు. తమ ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని కొడాలి నాని ప్రకటించారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తమ సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు. కొడాలి నాని ప్రభుత్వం మారగానే తీవ్ర సమస్యలు ఎదుర్కొంటారని అనుకున్నారు. కానీ ఆయన గుడివాడకు రాకుండా ఉండటంతో పాటు గుండెనొప్పితోఆస్పత్రిలోచేరిఆపరేషన్ చేయించుకున్నారు. ముంబైలో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. దీంతో ఆయన కోలుకోవడానికి సమయం పట్టింది. రెడ్ బుక్ లో మొదటి పేరు కొడాలి నానితే ఉంటుందని టీడీపీ వర్గాలు చెబుతూ ఉంటాయి. ఆయన వైసీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల పాటు విపరీతమైన భాషను ఉపయోగించేవారు. ఇప్పుడు ఆయన పూర్తిగా ఆరోగ్యంగా ఉండటంతో..టీడీపీ క్యాడర్ కూడా రెడ్ బుక్ మళ్లీ రెడీ అవుతుందని నమ్ముతున్నారు .

# విశాఖలో రాందేవ్ వెల్నెస్ హబ్

విశాఖపట్టణం, డిసెంబర్ 11, యోగా గురువు బాబా రామ్‌దేవ్ నేతృత్వంలోని పతంజలి గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రధాన ప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. రాష్ట్రంలో దాదాపు ?118 కోట్ల పెట్టుబడితో ఒక గొప్ప వెల్నెస్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి పతంజలి గ్రూప్ ప్లాన్ చేస్తోంది. ఈ వెల్నెస్ హబ్ విశాఖపట్నం (విశాఖ) లోని యెండడా ప్రాంతంలో నిర్మించనుందని తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పర్యాటక వ్యూహం కింద ఈ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల ఆరోగ్యం, ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త చొరవ కింద పతంజలి సంస్థ తమ వెల్నెస్ హబ్ రాష్ట్రంలో మొదటి ప్రైవేట్ ప్రాజెక్ట్ అవుతుంది.ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం ఏమిటంటే ప్రజలకు ఆరోగ్యం, ఆధ్యాత్మికత రెండింటినీ కలిపి అందించడం. సహజ ప్రకృతి సౌందర్యం, బీచ్‌లకు ప్రసిద్ధి చెందిన విశాఖపట్నం వెల్నెస్ పర్యాటకానికి అనువైన ప్రదేశం అని పతంజలి భావించింది. ఈ హబ్ యోగా, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం వంటి సౌకర్యాలను అందిస్తుంది. ఈ వెల్‌నెస్ సెంటర్ చికిత్స కోసం మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతత, విశ్రాంతి కోసం కూడా సందర్శకులను ఆకర్షిస్తుంది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బాబా రామ్‌దేవ్ గతంలో రాష్ట్రంలో పర్యాటకం,వెల్నెస్ ప్రోత్సహించడం గురించి చర్చించారు. బాబా రామ్‌దేవ్ ఏపీలో పలు ప్రాంతాల సహజ సౌందర్యాన్ని ప్రశంసించారు. అంతర్జాతీయ పర్యాటక ప్రదేశాల కంటే ఈ ప్రాంతం గొప్పదని కూడా వ్యాఖ్యానించారు. స్విట్జర్లాండ్ లేదా పారిస్‌కు వెళ్లకుండా ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించాలని ఆయన పర్యాటకులను ప్రోత్సహించారు.ఏపీని ప్రధాన ప్రపంచ వెల్నెస్ గమ్యస్థానంగా తీర్చిదిద్దడానికి ఏపీ ప్రభుత్వం రాష్ట్ర తీర ప్రాంతాల్లో మరిన్ని అలాంటి కేంద్రాలను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. పతంజలి తీసుకున్న చొరవ ఏపీలో పర్యాటకాన్ని ప్రోత్సహించడమే కాకుండా కొత్త ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుంది. విశాఖపట్నంలోని వెల్నెస్ సెంటర్ ఆధునిక సౌకర్యాలతో పాటు సందర్శకులకు భారత పురాతన వైద్య విధానాల ప్రయోజనాలను అందిస్తుందని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది.

# పడకేసిన రియల్ ఎస్టేట్..

అమరావతి, డిసెంబర్ 11, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలతో అమరావతి ప్రాంత రైతులకు సంబంధించిన భూముల విలువ ఢమాల్ అని పడిపోయింది. 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అమరావతి రాజధానిగా ప్రకటించిన సమయంలో రాజధాని ప్రాంతంలో ఎకరం భూమి నలభై లక్ష రూపాయలు చేసే భూమి ఒక్కసారిగా ఎనభై లక్షల రూపాయల వరకూ పలికింది. రాజధాని ఇక్కడకు వస్తుందని తెలిసి అనేక మంది కొనుగోలు చేయడానికి ముందుకు రావడంతో రాజధాని ప్రాంతమే కాకుండా గుంటూరు జిల్లాలోని భూములకు కూడా ఒక్కసారి ధరలు పెరిగాయి. అక్కడకు కార్లలో అధిక సంఖ్యలో రియల్ వ్యాపారులు వచ్చి భూములుబేరాలు ఆడి కొనేవారు. కానీ నేడు బేరమాడే వారు కూడా లేరు.అయితే 2019 ఎన్నికలలో జగన్ వచ్చి మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చిన వెంటనే తిరిగి ఎకరం భూమి నలభై లక్షల రూపాయలకు చేరింది.దీంతో ఈ ప్రాంత వాసులు ముఖ్యమంత్రిగా చంద్రబాబు తిరిగి ఎన్నికయ్యేందుకు దోహదపడ్డారు. వారి ఆందోళనలు ఒకరకంగా పార్టీకి అనుకూలంగా మారాయి. అయితే చంద్రబాబు వచ్చిన తర్వాత అనుసరిస్తున్న పద్ధతులు, వరసగా భూ సమీకరణలు చేస్తుండటంతో మళ్లీ రియల్ ఎస్టేట్ స్తబ్దత నెలకొనిందంటున్నారు. గతంలో హైదరాబాద్ నుంచి వచ్చిన కొందరు రియల్ వ్యాపారులు ఇక్కడకు వచ్చి భూములు కొనుగోలు చేసి వెంచర్లను ఏర్పాటు చేశారు. కొందరు అపార్ట్ మెంట్లు నిర్మించారు. నేడు అపార్ట్ మెంట్ల ధరలు కూడా గతంలో మాదిరిగా లేవంటున్నారు. గతంలో అమరావతి రాజధాని హైప్ చూసి భూమిని కొనుగోలు చేసిన వారు ఇప్పుడు అమ్మాలన్నా కొనేవారు లేరని వాపోతున్నారు.అమరావతిలో తొలి విడత ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన భూములు ఇంత వరకూ అభివృద్ధి చేయకుండా రెండో విడత భూ సమీకరణకు ప్రభుత్వం వెళ్లడం, మూడో విడత కూడా ఉందనిచెప్పడంతో భూముల ధరలు ఢమాల్ అంటున్నాయట. ఇందుకు అమరావతికి చెందిన ఒక రైతు ఉదాహరణ చెప్పారు. ఎక్కడైనా ఒక వీధిలో ఒక షాపు ఉంటే దానికి గిరాకీ ఉంటుంది. అదే వీధిలో మరొక షాపు ఏర్పాటయితే గిరాకీ తగ్గిపోతుంది. ఇప్పుడు రెండోసారి భూ సమీకరణ విషయంలో తాము కూడా ఇలాగే అన్యాయానికి గురవుతున్నామని చెబుతున్నారు. తాము రాజధానికి వ్యతిరేకం కాదంటూనే తమకు ప్లాట్లను అభివృద్ఇ చేయకుండానే మరొకరికి ప్లాట్లు కేటాయించడంతో భూముల ధరలు తగ్గిపోయాయని, జేఏసీ నేతలతో మాట్లాడి ఫలితం లేదని, గ్రామ సభలు జరిపి రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించాలి కదా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

# మణుగూరులో ఉద్రిక్తత

భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు జిల్లా పరిషత్ కోఎడ్యుకేషన్ పాఠశాల దగ్గర ద్ద ఉద్రిక్తత నెలకొంది. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ బిఅర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ చెలరేగింది. రహదారులకు అడ్డంగా టెంట్లు వేసి ప్రచారం చేస్తున్నారంటూ ఒకరిపై ఒకరు పిర్యాదు చేసుకున్నారు. దాంతో అధికారులు ఇరువర్గాలకు సంబంధించిన టెంట్లు తొలగించారు

# తిరుమలలో మరో భారీ స్కాం



తిరుమల, డిసెంబర్ 11, కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రం.. భక్తిభావానికి, పవిత్రతకు నిలువుటద్దం. కానీ, ఇటీవల వరుసగా వెలుగుచూస్తున్న కుంభకోణాలు శ్రీవారి సన్నిధిలో అపవిత్రతను, అక్రమాలను కళ్లకు కడుతున్నాయి. లడ్డూ ప్రసాద తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారం దేశవ్యాప్తంగా పెను దుమారం రేపిన సంగతి మరువక ముందే, ఇప్పుడు మరో భారీ మోసం బయటపడటం భక్తులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దాతలు, విశిష్ట వ్యక్తులకు బహూకరించే పట్టు శాలువాల కొనుగోలులో పదేళ్లుగా సాగుతున్న అక్రమాలు టీటీడీ పాలనా వ్యవస్థలోని డొల్లతనాన్ని బయటపెట్టాయి. పట్టు పేరుతో పాలిస్టర్ వస్త్రాలను అంటగడుతూ సాగిన ఈ దందా.. తిరుమలలో వేళ్లూనుకున్న అవినీతికి నిదర్శనంగా నిలుస్తోంది.శ్రీవారి దర్శనానికి వచ్చే ప్రముఖులకు, ఆలయానికి విరాళాలు అందించే దాతలకు రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి పట్టు శాలువాతో సత్కరించడం తిరుమలలో సంప్రదాయం. ఈ క్రతువులో వాడే శాలువా సాక్షాత్తు శ్రీవారి ఆశీస్సుగా భావిస్తారు. నిబంధనల ప్రకారం, ఈ శాలువాలు స్వచ్ఛమైన మల్బరీ పట్టుతో, నిర్దేశిత బరువు, కొలతలతో ఉండాలి. వాటిపై 'ఓం నమో వేంకటేశాయ' అనే అక్షరాలతో పాటు శంకు, చక్ర నామాలు ఉండాలి. అయితే, ఇటీవల టీటీడీ బోర్డు చైర్మన్ బి.ఆర్. నాయుడు ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు జరిపిన ఆకస్మిక తనిఖీల్లోగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2015 నుంచి టెండర్ దక్కించుకుని శాలువాలు సరఫరా చేస్తున్న నగరికి చెందిన 'వీఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్' అనే సంస్థ, పదేళ్లుగా టీటీడీని, భక్తులను మోసం చేస్తోందని తేలింది. స్వచ్ఛమైన పట్టుకు బదులుగా 100 శాతం పాలిస్టర్ దారంతో తయారైన నాసిరకం శాలువాలను ఆ సంస్థ సరఫరా చేస్తోంది.ఈ కుంభకోణంలో ఆర్థిక అవకతవకలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బయట మార్కెట్లో కేవలం రూ. 350 నుంచి రూ. 400 విలువ చేసే పాలిస్టర్ శాలువాలను, సదరు సంస్థ టీటీడీకి ఏకంగా రూ. 1,389 లకు విక్రయిస్తోంది. అంటే ఒక్కో శాలువాపై దాదాపు రూ. 1000కి పైగా అదనంగా వసూలు చేస్తూ, ఏటా కోట్ల రూపాయల ధనాన్ని కొల్లగొట్టింది. పదేళ్ల కాలంలో లక్షలాది శాలువాలు కొనుగోలు చేసిన టీటీడీ, ఈ మోసం కారణంగా ఎంత భారీ మొత్తంలో నష్టపోయిందో ఊహించవచ్చు. ఇది కేవలం వ్యాపార మోసం కాదు, దేవుడి సొమ్మును అప్పనంగా దోచుకోవడమే.ఈ కుంభకోణం కేవలం ఒక కాంట్రాక్టర్ చేసిన మోసం మాత్రమే కాదు, టీటీడీ అధికారుల నిర్లక్ష్యానికి, పర్యవేక్షణా లోపానికి అద్దం పడుతోంది. ఒక పట్టు వస్త్రాన్ని చేతితో తాకితే అది పాలిస్టరా లేదా అసలైన పట్టా అనేది సాధారణ నేత కార్మికుడికి కూడా అర్థమవుతుంది. అలాంటిది, పదేళ్లుగా టీటీడీ అధికారులు, సిబ్బంది ఈ వ్యత్యాసాన్ని ఎందుకు గుర్తించలేకపోయారు? గతంలో కాంచీపురంలోని ల్యాబ్‌లో జరిగిన పరీక్షల్లో ఈ శాలువాలు నాణ్యమైనవేనని రిపోర్టులు వచ్చాయి. కానీ, ఇప్పుడు బెంగళూరు, ధర్మవరం సెంట్రల్ సిల్క్ బోర్డ్ ల్యాబ్‌లలో పరీక్షిస్తే అవి పాలిస్టర్ అని తేలింది. దీన్ని బట్టి, గతంలో ల్యాబ్ టెస్టుల సమయంలో నమూనాలను మార్చేశారా? లేక ల్యాబ్ అధికారులతోనే కుమ్మక్కయ్యారా? అనే అనుమానాలు బలపడుతున్నాయి.తిరుమలలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు సాధారణ భక్తుల్లో అభద్రతా భావాన్ని కలిగిస్తున్నాయి. పవిత్రమైన లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యిని వాడారన్న ఆరోపణలు హిందూ సమాజాన్ని కుదిపేసాయి. శ్రీవారి హుండీని లెక్కించే పరకామణిలో సిబ్బందే డబ్బులు చోరీ చేస్తూ పట్టుబడటం భద్రతా వైఫల్యాన్ని ఎత్తిచూపింది. ఇప్పుడు దాతలను గౌరవించే శాలువాల విషయంలోనూ మోసం జరగడం వ్యవస్థలో లోతుగా పాతుకుపోయిన అవినీతిని సూచిస్తోంది.ఈ వరుస ఘటనలు చూస్తుంటే.. తిరుమల పాలనా యంత్రాంగం పవిత్రత కంటే వ్యాపారానికి, అవినీతికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రస్తుత టీటీడీ పాలకమండలి, ఏసీబీ విచారణకు కోరడం ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే, ఇది కేవలం విచారణకే పరిమితం కాకూడదు. పదేళ్లుగా సాగిన ఈ దందా వెనుక ఉన్న కాంట్రాక్టర్లతో పాటు, వారికి సహకరించిన అధికారులను, సిబ్బందిని గుర్తించి కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. శ్రీవారి ఆలయం కేవలం ఒక ఆదాయ వనరు కాదు, కోట్లాది మంది భావోద్వేగాలకు, విశ్వాసానికి సంబంధించిన కేంద్రం. పరిపాలనలో పారదర్శకత, కొనుగోళ్లలో జవాబుదారీతనం ఉంటేనే తిరుమల పవిత్రత పరిరక్షించబడుతుంది. లేదంటే, ఇలాంటి కుంభకోణాలు పునరావృతమై, కలియుగ దైవం సన్నిధిపై భక్తులకు ఉన్న అచంచల విశ్వాసం సడలే ప్రమాదం ఉంది. తక్షణమే టీటీడీలో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాజ్యసభ కోసం పెద్ద పోటీ

విజయవాడ, డిసెంబర్ 11,ఏపీలో వచ్చే ఏడాది మే?జూన్ నెలల మధ్య జరగనున్న రాజ్యసభ ఎన్నికలు రాజకీయ వర్గాల్లో ఇప్పటికే చర్చకు దారితీశాయి. ఈసారి నాలుగు స్థానాలు ఖాళీ కానుండగా, ప్రస్తుత పరిస్థితుల రీత్యా ఈ నాలుగింటినీ టీడీపీ కూటమి గెలుచుకునే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రం నుంచి మొత్తం 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. అందులో ఇద్దరు టీడీపీ, ఇద్దరు బీజేపీ , మిగిలిన ఏడుగురు వైఎస్సార్‌సీపీకి చెందినవారు.వచ్చే జూన్ 21తో వైసీపీ నాయకులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని పదవీకాలం ముగుస్తుంది. అలాగే గత ఏడాది జరిగిన ఉపఎన్నికలలో టీడీపీ తరఫున గెలిచిన సానా సతీష్ పదవీకాలం కూడా అదే తేదీన పూర్తవుతుంది. ఈ కారణంగా ఎన్నికలు జూన్‌కు ముందే జరిగే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు ? టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి ఉండటంతో నాలుగు స్థానాల పంపకం ఎలా జరుగుతుందన్న ప్రశ్న మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటి వరకు జరిగిన రెండు ఉపఎన్నికల్లో టీడీపీ, బీజేపీ చెరో రెండు సీట్లు పొందగా, జనసేనకు ఇంకా అవకాశం రాలేదు. దీంతో ఈసారి జనసేనకు ఒక సీటు కేటాయించే అవకాశంపై చర్చ ఎక్కువైంది. గతంలో నాగబాబు కు అవకాశం వస్తుందని అనుకున్నా, బీజేపీ ఆ సమయంలో ఒత్తిడి తీసుకోవడంతో జనసేన వెనక్కి తగ్గాల్సి వచ్చింది. కాబట్టి ఈసారి బీజేపీ బదులుగా జనసేనకు అవకాశం ఇస్తారా? అనేది ప్రధాన చర్చాంశంగా మారింది.టీడీపీకి వచ్చిన సీట్లపై కూడా పార్టీ లోపలే పెద్ద పోటీ కనిపిస్తోంది. కేవలం ఏడాదిన్నరలోనే పదవీకాలం ముగిసే సానా సతీష్‌కు మళ్లీ అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆయన లోకేశ్ కు అత్యంత సన్నిహితుడు కావడం, ఢిల్లీలోని కేంద్ర నాయకత్వం వద్ద మంచి పరిచయాలు ఉండటం ఈ అవకాశాలను పెంచుతున్నాయని అంటున్నారు. గతంలో ఈ బాధ్యతలను నిర్వర్తించిన కంభంపాటి రామ్మోహనరావు కూడా ఈసారి రాజ్యసభకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారముంది.ఇక టీడీపీకి చెందిన గల్లా జయదేవ్ , పొత్తుల్లో భాగంగా సీట్లు కోల్పోయిన దేవినేని ఉమా, పిఠాపురం వర్మ , జవహర్తో పాటు సీనియర్ నాయకులు వర్ల రామయ్య , యనమల రామకృష్ణుడు వంటి పలువురు నేతలు కూడా రాజ్యసభ టికెట్ కోసం ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.

ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోసం సీటు వదులుకున్న పిఠాపురం వర్మకు పార్టీ ఏదైనా ప్రత్యామ్నాయం ఇవ్వాలని డిమాండ్ పెరుగుతోంది.అయితే, ఆశావహులలో ఎక్కువ మంది అగ్రవర్ణాలకు చెందినవారే ఉండటంతో, ఈసారి సామాజిక సమతుల్యాన్ని దృష్టిలో ఉంచి బీసీ, ఎస్సీ వర్గాలకూ అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో రాబోయే రాజ్యసభ ఎన్నికలు టీడీపీ కూటమిలో భారీ ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.

## సంక్రాంతి తర్వాత జిల్లాల యాత్రలు

విజయవాడ, డిసెంబర్ 11, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కొత్త ఏడాది నుంచి యాక్టివ్ అయ్యేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఆయన జనవరి నెల సంక్రాంతి తర్వాత జిల్లాల యాత్రలు చేయాలని నిర్ణయించుకున్నారట. ఇక బెంగళూరుకు బైబై చెప్పి 2026 నుంచి ఇక విజయవాడలోని తాడేపల్లి నివాసంలో ఉండేందుకు ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది. సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటన చేపట్టాలని తొలుత ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి రోజుకు రెండు రోజుల పాటు జిల్లాల్లో పర్యటించాలని జగన్ ప్లాన్ చేసుకున్నారని సమాచారం. దీనివల్ల జిల్లా నేతలతో పాటు పార్టీ క్యాడర్ కూడా ఇక యాక్టివ్ అయ్యే అవకాశముందని భావించి తొలుత జిల్లాల టూర్ ను దాదాపు ఆరు నెలల పాటు విడతల వారీగా కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిసింది.జగన్ జిల్లాల పర్యటనల్లో ప్రజా సమస్యలపై స్పందించడంతో పాటు అక్కడ నియోజకవర్గానికి చెందిన నేతలతో పాటు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కూడా పాల్గొనేలా రోడ్ మ్యాప్ రెడీ చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా కార్యకర్తల సమాశాన్ని ఒకరోజంతా కొనసాగించాలని నిర్ణయించారని తెలిసింది. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడమే కాకుండా వారితో ఒకరోజు గడిపి తాను ఉన్నానన్న ధైర్యాన్ని నింపాలన్న ప్రయత్నంలో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎన్నికలకు ఇంకా మూడేళ్లు మాత్రమే సమయం ఉన్నప్పటికీ ముందుగా స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందున ఈలోపు జిల్లాల పర్యటనలు చేసి క్యాడర్ ను ఉత్తేజ పర్చాలని జగన్ భావిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంలో జగన్ ఇక కార్యకర్తలకు, నేతలకు అందుబాటులో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారని, ఈ మేరకు ఇప్పటికే నియోజకవవర్గాల నేతలకు కూడా సమాచారం అందించారని తెలిసింది. ఇప్పటికే నియోజకవర్గాల ఇన్ ఛార్జులను మార్చిన జగన్ త్వరలోనే అన్ని నియోజకవర్గాలకు పూర్తి స్థాయి నియామకాలు చేపట్టడమే కాకుండా బూత్ లెవెల్ కమిటీల ఏర్పాటు ఎంత వరకూ వచ్చిందన్న దానిపై కూడా ఫోకస్ పెట్టనున్నట్లు తెలిసింది. కొత్త ఏడాది నుంచి జగన్ నయా ప్లాన్ తో జనం ముందుకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారు. అన్ని వర్గాలను కలుపుకుని వెళ్లేలా జగన్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ కేసులకు భయపడి బయటకు రాని నేతలు కూడా ఇక బయటకు వస్తారని పార్టీ నాయకత్వం భావిస్తుంది. రాకపోతే ప్రత్యామ్నాయ నేతలను నియమించడానికి తగిన సమయం కూడా తమకు ఉంటుందని అంటున్నారు.

# 37 మందిలో మార్పు కనిపించడం లేదా

గుంటూరు, డిసెంబర్ 11,తెలుగుదేశం పార్టీకి చెందిన 37 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని పార్టీ అధినేత చంద్రబాబుకు నివేదిక అందింది. బ్యాక్ ఎండ్ టీం ఇచ్చిన నివేదిక మేరకు రాష్ట్రంలో 37 మంది ఎమ్మెల్యేల పనితీరు ఇప్పటి వరకూ ఏమాత్రం మెరుగుపడలేదని నివేదిక ఇచ్చింది. అయితే ఇది వారికి ఫైనల్ కాల్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినట్లు తెలిసింది. గత కొన్నాళ్లుగా అందుతున్న నివేదికలను అనుసరించి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరును మెరుగుపర్చుకోవాలని పదే పదే చెబుతున్నారు. ప్రజల్లోనే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెబుతున్నారు. అయినా పెద్దగా ఎమ్మెల్యేలు లెక్కచేయని పరిస్థితి ఉందని ఈ లెక్కలు చెబుతున్నాయి.ప్రతి నెల సాక్షాత్తూ చంద్రబాబుతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పింఛను పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొనాలని చెప్పినప్పటికీ కొందరు ఎమ్మెల్యేలు దూరంగా ఉంటున్నారు. అలాగే సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలను కూడా స్వయంగా ఎమ్మెల్యేలు చేయాలని చెప్పినా లైట్ తీసుకుంటున్నారు. అనేకసార్లు చంద్రబాబు వారికి క్లాస్ లు పీకారు. అయితే గుంపులో గోవిందా అన్నట్లుగా వారు తమను కాదులే అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు కూడా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఎమ్మెల్యేల పనితీరును మెరుగుపర్చుకోకపోవడం పై ఒక వరసగా వన్ టూ వన్ సమావేశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది.త్వరలోనే ఒక్కొక్క ఎమ్మెల్యేను పిలిచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వారితో మాట్లాడేందుకు సిద్ధం చేయాలని పార్టీ నేతలకు ఆదేశించినట్లు తెలిసింది. 37 మంది పనితీరు బాగాలేదంటే చిన్న విషయం కాదు. చిన్న అంకె కూడా కాదు. వారి వల్ల భవిష్యత్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటుపై పడే అవకాశం కూడా ఉందని భావించిన చంద్రబాబు నాయుడు ఇది ఫైనల్ కాల్ అని, అప్పటికీ వారు పనితీరు మార్చుకోకపోతే, వచ్చే ఎన్నికల్లో వారిని తప్పించి మరొకరిని అభ్యర్థిగా ఎంపిక చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అందుకే చివరి హెచ్చరికలతోనైనా వారు తమ వ్యాపారాలను, ఇతర వ్యవహారాలను పక్కన పెట్టి నియోజకవర్గాల్లోనే ఉండి ప్రజా సేవ చేయాలని చంద్రబాబు గట్టిగా క్లాస్ పీకుతారంటున్నారు. అప్పటికైనా మారతారా? లేదా? అన్నది చూడాలి

## మంత్రులకు క్లాస్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి మంత్రుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈరోజు జరిగిన హెచ్ఓడీల సమావేశంలో మంత్రుల పనితీరును ఆయన తప్పుపట్టారు. మరోసారి మంత్రులపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఇప్పుడు అందరిలోనూ చర్చనీయాంశంగా మారింది. మంత్రుల పనితీరులో ఎలాంటి మార్పు రాలేదని చంద్రబాబు అన్నారుచాలా మందికి తమ శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడంలేదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తేవడం, వినియోగించడంలో విఫలమయ్యారంటూ అసహనం వ్యక్తం చేశారు. మంత్రులు ఒక్కరోజు ఢిల్లీకి వెళ్లడంలో నష్టం లేదన్న చంద్రబాబుర ఇకనైనా మంత్రులు పనితీరు మార్చుకోవాలని, ఫైళ్ల క్లియరెన్స్ లోనూ వేగంగా స్పందించాలని చంద్రబాబు ఆదేశించా

# ఇండిగో సంక్షోభం . కుట్ర కోణంలో దర్యాప్తు




ముంబై, డిసెంబర్ 11, ఇండిగో సంస్థకు సంబంధించిన విమానాలు అర్థంతరంగా ఆగిపోవడం మనదేశంలో తీవ్ర కలవరాన్ని కలిగించాయి.. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయాలకు పరిమితమయ్యారు.

ఉన్నట్టుండి విమానాలు ఆగిపోవడంతో ప్రయాణికులు నరకం చేశారు.. వాస్తవానికి విమానాలు ఆగిపోవడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. ప్రకృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు.. ఇతర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విమానాలను నిలిపివేస్తారు. కానీ ఎటువంటి కారణాలు లేకుండానే ఇండిగో సంస్థ విమానాలు ఆపివేయడం దేశవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని కలిగించింది.విమానాలు ఆగిపోవడం వెనక టర్కీ దేశం పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థకు టర్కిస్ ఎయిర్ లైన్స్ తో విస్తృతమైన కోడ్ షేర్ బాండింగ్ ఉంది. టర్కిస్ ఎయిర్లైన్స్ ను నేరుగా టర్కీ ప్రభుత్వమే నియంత్రిస్తోంది.కొన్ని సంవత్సరాలుగా భారత్, టర్కీ మధ్య అంత గొప్పగా సంబంధాలు లేవు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ కు టర్కీ బహిరంగ మద్దతు పలికింది. దీంతో భారతీయ కంపెనీలు టర్కీని బహిష్కరించాయి.. అంతేకాదు టర్కీ అధ్యక్షుడి కుమార్తెకు ప్రయోజనం కలిగించే సెలెబి ఏర్పోర్ట్ సర్వీసెస్ కాంట్రాక్టు ను భారత రద్దు చేసింది. అహ్మదాబాదులో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడానికి ముందు మనదేశంలో టర్కీ దేశానికి చెందిన విమానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ప్రజలు సహజంగానే ఎయిర్ ఇండియా వైపు దృష్టిస్తారించారు. ఈ కుట్ర అనేక రకాలుగా మలుపులు తిరిగింది.. పుతిన్ మనదేశంలో పర్యటిస్తున్నప్పుడే పశ్చిమ దేశాలు సరికొత్త వ్యూహాలు అవలంబించాయి.. అయితే ఈ వ్యవహారం వెనుక టర్కీ మాత్రమే కాకుండా, ఇంకా చాలా దేశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2020లో ట్రంప్ భారత్లో పర్యటిస్తున్నప్పుడు సిఏఏ వ్యతిరేక నిరసనలు ఎలా అయితే వ్యక్తమయ్యాయో.. పుతిన్ భారతలో పర్యటిస్తున్నప్పుడు కూడా పశ్చిమ దేశాలు అదే విధంగా అసౌకర్యానికి గురయ్యాయి.ప్రస్తుతం మన దేశంలో పెళ్లిళ్లు, ఇతర వేడుకలు విస్తృతంగా జరుగుతూ ఉంటాయి. ఈ మార్కెట్ మొత్తాన్ని స్తంభింప చేయడానికి ఈ విధమైన కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంక్షోభానికి ఇండిగో సంస్థలో ఉన్న అంతర్గత బలహీనతలు కూడా ఒక కారణమని తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పైలెట్ ల విశ్రాంతి సమయాన్ని పెంచింది.. ఈ నిబంధనలను 2024 జనవరిలో విడుదల చేసింది. అయితే వీటిని ఇండిగో సంస్థ మాత్రం పాటించలేదు.. సొంత పైలెట్ అకాడమీ ఉన్నప్పటికీ సకాలంలో పైలెట్లను ఇండిగో సంస్థ నియమించుకోలేదు. ఇండిగో సంస్థలో గంగువాల్ కుటుంబం తమ వాటాలను నిరంతరం విక్రయించుకునే పనిలో పడింది.

అందులో వాటాలను పశ్చిమ దేశాలకు చెందిన బ్యాంకులు కొనుగోలు చేశాయి. అందువల్లే ఇటీవల విమానాలను తెలివిగా నిలిపివేశాయి.ప్రభుత్వం పైలెట్ల విశ్రాంతి సమయాన్ని.. రాత్రి కాలంలో ఆపరేషన్ల నియమాలను అత్యంత కఠిన తరం చేసింది. దీంతో రోజుకు 2300 విమానాలను నడిపే ఇండిగో సంస్థ మీద విపరీతమైన ఒత్తిడి పడింది. పైలెట్లు విమానాలు నడపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. కంపెనీ కావాలనే విమానాలను నిలిపివేసిందని తెలుస్తోంది. పలువురు పైలెట్లు విజిల్ బ్లోయర్లుగా ముందుకు వచ్చి ఈ నిజాలను వెల్లడించారు.

# బోర్డర్ లో భారీ ప్రాజెక్టులు

శ్రీనగర్, డిసెంబర్ 11, (న్యూస్ పల్స్) భారత్-పాక్ సరిహద్దు అంటేనే ఉద్రక్తతలకు నెలవు. పరిస్థితి ఎప్పుడు ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. ఇలాంటి పరిస్థితిలో భారత్.. సరిహద్దు భద్రతను మరింత పరిష్టం చేసింది. భారత్?పాకిస్థాన్ సరిహద్దుకు అత్యంత సమీపంలో 125 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు పూర్తయి, వాటిని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టుల్లో కీలకమైన రోడ్లు, మాడ్యులర్ వంతెనలు, సొరంగాలు ఉన్నాయి, వీటి విలువ సుమారు రూ.5 వేల కోట్లు. వీటితో సైన్యం సరిహద్దుకు వేగంగా చేరుకునే అవకాశాలు మెరుగవుతాయి.స్థాపితమైన బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ గతంలో పెద్దగా పనులు చేయలేదు. తాజాగా 23 రోడ్లు, 93 వంతెనలు, 4 ఇతర ప్రాజెక్టులు సరిహద్దు రక్షణను బలపరిచే విధంగా రూపొంది ఉన్నాయి. రాజస్థాన్ నుంచి జమ్మూ కాశ్మీర్, లడ్డాక్, ఉత్తరాఖండ్, అరుణాచల్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దులపై ఈ పనులు చేపట్టింది. హిమాలయ ప్రాంతాలలో కూడా ఇంజినీరింగ్ అద్భుతాలు చోటు చేసుకున్నాయి.లడ్డాక్ ప్రాంతంలో దౌలత్‌బేగ్ నుంచి 50 కిలోమీటర్ల రోడ్డు నిర్మించడం ఎంతో కీలకం. ఈ ప్రాజెక్టు సియాచిన్ పరిస్థితులను కాపాడేందుకు సంబంధించినది. 920 మీటర్ల పొడవైన సొరంగం కూడా నిర్మించబడింది, ఇది సైన్యానికి ఏకకాలంలో వేగంగా ప్రాథమిక స్థితికి చేరుకోవడంలో సహాయపడుతుంది. ఉత్తరాఖండ్ ఖుమాయు, నార్త్ సిక్కిం, మిజోరం వంటి క్లిష్ట ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయడం ద్వారా కేవలం సైనికుల కోసం మాత్రమే కాకుండా, ప్రజలకు కూడా నిత్యావసర సదుపాయాలు అందించడం లక్ష్యంగా ఉంది. ప్రజలు సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాల్లో నివసించడానికి వీలుగా మారిందిపాత కాలంలో అటువంటి రోడ్లు, వంతెనలు లేకపోవడం వల్ల భారత సైన్యం సరిహద్దుకు చేరుకోవడంలో జాప్యం అయ్యేది. గత యుద్ధాలలో నష్టాలకు కారణమైంది. ఈ కొత్త నిర్మాణాలు సైన్యం వేగంగా కదలడానికి దోహదపడతాయి. తద్వారా భద్రతా పరిస్థితులను బలోపేతం చేస్తాయి. సంస్థాగత, వ్యూహాత్మకమైన అభివృద్ధులు భారత్ సరిహద్దు భద్రతలో కీలక పాత్ర పోషించనున్నాయి. భవిష్యత్తులో ఇదే విధంగా ఇతర సరిహద్దు ప్రాంతాల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కొనసాగుతుంది.

# ఏకగ్రీవాలకు అవకాశమివ్వద్దు ఎన్నికలు జరపాలి

హైదరాబాద్ రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలకు తావివ్వకుండా ప్రతి ఒక్క వార్డు సర్పంచు అభ్యర్థులకు ఎన్నికలు జరపాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలంగాణ సర్పంచ్ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వీ యాదయ్య గౌడ్ కోరారు. పలు గ్రామాలలో వేలంపాట పేరుతో ధనబలంతో సర్పంచ్ పదవులను డబ్బులు ఇచ్చి కొనుకుంటు...రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేసారు. తక్షణమే ఏకగ్రీవమైన సర్పంచ్లను రద్దుచేసి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అమ్మో.. ఇది టీజరా...

హైదరాబాద్, డిసెంబర్ 11,నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో సినిమా వస్తుంది అంటే, కచ్చితంగా ఓవర్ మాస్ ఎలివేషన్స్ ఉంటాయని మైండ్ లో బ్లైండ్ గా ఫిక్స్ అయిపోతారు ఆడియన్స్. ఇక 'అఖండ' లాంటి సినిమాకు సీక్వెల్అంటే, ఏ రేంజ్ మాస్ సన్నివేశాలు ఉంటాయో ఊహించుకోవచ్చు. ఆ ఊహకు తగ్గట్టుగానే విడుదల చేసిన రెండు ట్రైలర్స్ ఉన్నాయి. హద్దులు దాటినా మాస్ సన్నివేశాలు, అసలు ఇంత అవసరమా అని అనిపించేలా ఉన్నాయి. ఇకపోతే ఈ చిత్రం డిసెంబర్ 12 న ప్రపంచవ్యాప్తంగా భారీ లెవెల్ లో విడుదల అవ్వబోతున్న సందర్భంగా, మేకర్స్ కాసేపటి క్రితమే ఒక టీజర్ వీడియో ని విడుదల చేశారు. ఈ టీజర్ కి మామూలు ఫ్యాన్స్ నుండి మాత్రమే కాదు, నందమూరి ఫ్యాన్స్ నుండి కూడా డివైడ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక్కసారిగా ఆ టీజర్ చూడగానే, ఇదేందయ్యా ఇది, నేనెప్పుడూ చూడాలా అనే మూమెంట్ ప్రతీ ఒక్కరికి వస్తుంది.మనిషిని తలా క్రిందలుగా చేసి, చరచేతిలో పెట్టుకొని, తన మేనకోడలికి దిష్టి లాగా, నేలకేసి కొట్టడాన్ని చూసి ఆడియన్స్ కి నవ్వాలో, కోపం తెచుకోవాలో తెలియని పరిస్థితి. ఎదో ఒక్క షాట్ ఇలాంటిది ఉంటే పర్వాలేదు, ప్రతీ షాట్ లో ఇలాంటి సన్నివేశాలు ఉంటే ఓవర్ డోస్ లాగా అనిపిస్తుంది. ఈ టీజర్ చూసిన తర్వాత అదే అనిపించింది. దీన్ని ఎంజాయ్ చేసే ఆడియన్స్ కూడా ఉంటారు, కానీ కామెడీ దారిలో అలోచించి ఎంజాయ్ చేసేవాళ్ళే ఉంటారు. బాలయ్య, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో ఇలాంటి సన్నివేశాలు ఉంటాయని ఊహిస్తాం, కానీ ప్రతీ షాట్ లోనూ ఇలాంటివే ఉంటాయంటే తీసుకోవడం కష్టమే కదా. మరి ఆడియన్స్ ఈ చిత్రాన్ని ఎలా తీసుకుంటారో చూడాలి. అఖండ చిత్రం లో కూడా ఇలాంటి సన్నివేశాలు ఉన్నాయి. కానీ ఓవర్ డొసేజ్ లేదు, బాలయ్య స్క్రీన్ ప్రెజెన్స్ ని వేరే లెవెల్ లో వాడుకున్నాడు బోయపాటి.కానీ ఇక్కడ మా కాంబినేషన్ లో వస్తున్న నాల్గవ సినిమా కాబట్టి, ఈ రేంజ్ మాస్ సన్నివేశాలు ఉండాల్సిందే అని గిరి గీసుకొని తీసినట్టుగా అనిపించింది ఈ సినిమా టీజర్స్ ని, ట్రైలర్స్ ని చూస్తుంటే. ఇకపోతే ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్ షోస్ రేపటి రాత్రి నుండి మొదలు అయ్యే అవకాశాలు ఉన్నాయ్. ప్రస్తుతానికి మొదటి రోజుకి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ ని మొదలు పెట్టారు. రేపు ప్రీమియర్ షోస్ కి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ ని మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. బుక్ మై షో యాప్ ఈ చిత్రానికి గంటకు 16 వేలకు పైగా టికెట్స్ అమ్ముడుపోతున్నాయి. చూస్తుంటే బంపర్ ఓపెనింగ్ వచ్చేలాగానే ఉంది.

# ముంబై స్థాయిలో హైదరాబాద్ నాలుగు కార్పొరేషన్లు

హైదరాబాద్, డిసెంబర్ 11,హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ, పరిధిలోని 27 పెరిఫెరల్ అర్బన్ లోకల్ బాడీలను విలీనం చేషశారు. తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ వార్డుల సంఖ్యను 150 నుండి 300 కు పెంచుతూ అధికారిక ఉత్తర్వులు (ఉూ) జారీ చేసింది. పట్టణ పాలనను మరింత బలోపేతం చేయడంలో భాగంగా, ఈ విస్తరణకు అనుగుణంగా వార్డుల సంఖ్యను రెట్టింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు ఉన్న 150 వార్డుల స్థానంలో ఇకపై 300 వార్డులు×× ఉంటాయి. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 27 పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేయడంతో ఈ మార్పు అనివార్యమైంది. విస్తరించిన హైదరాబాద్ పరిధిని తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణిస్తున్నారు. వార్డుల సంఖ్య పెంపు ద్వారా ప్రతి వార్డు పరిధి తగ్గి, కార్పొరేటర్లు ప్రజలకు మరింత చేరువగా ఉండటానికి, సమస్యలను త్వరగా పరిష్కరించడానికి వీలు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇది మెరుగైన పౌర సేవలు , మౌలిక వసతుల కల్పనకు దోహదపడుతుంది. ఈ నిర్ణయం తీసుకోవడానికి ముందు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా వార్డుల పునర్వ్యవస్థీకరణపై సమగ్ర అధ్యయనం చేయించారు. ఆ నివేదిక ఆధారంగానే ఈ పెంపునకు ఆమోదం లభించింది.అయితే ఇంత పెద్ద ప్రాంతానికి ఒకే మేయర్ ఉండటం కష్టమనితర్వాత డీసెంట్రలైజ్ చేసి మూడు లేదా నాలుగు కార్పొరేషన్లుగా విభజించే ప్రణాళికలు ఉన్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం 300 వార్డులు, 300 ఎన్నికైన కార్పొరేటర్లు ఉంటారు. ఇది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టానికి అనుగుణంగా జరిగింది. ప్రస్తుతం గ్రేటర్ పరిధి 650 చ.కి.మీ.లు మాత్రమే ఉండగా, 27 మున్సిపాలిటీలు, 1 గ్రామ పంచాయతీలను కలిపిన తర్వాత ఇది 2,000 చ.కి.మీ.లకు చేరుకుంటుంది. జనాభా 1.3 కోట్లకు పైగా ఉండగా, ప్రతి వార్డులో 40,000-50,000 మందులు ఉంటారు. సర్కిల్స్ సంఖ్య 30 నుంచి 57కి పెరిగింది. ప్రతి మెర్జ్ అయిన మున్సిపాలిటీని ఒక సర్కిల్‌గా పరిగణిస్తారు. గ్రేటర్ విస్తరణ తర్వాత, దీనిని మూడు లేదా నాలుగు చిన్న కార్పొరేషన్లుగా విభజించే ప్రణాళికలు ఉన్నాయి. ఫలితంగా, ప్రస్తుత ఒక మేయర్ పదవి కాకుండా నాలుగు మేయర్ స్థానాలతో కార్పొరేషన్లు ఏర్పడే అవకాశం ఉంది. మూడు వందల మంది కార్పొరేటర్లతో అంటే పాలన కూడా గందరగోళంగా మారే అవకాశం ఉంటుంది.

అందుకే నాలుగు కార్పొరేషన్లు చేసి..నలుగురు మేయర్లు బాధ్యతలు నిరవహించే అవకాశాలు ఉన్నాయి. వార్డుల సంఖ్య ఖరారు కావడంతో వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియను ఉఊఓఅ త్వరలో చేపట్టనుంది. ఈ ప్రక్రియలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిపాలనా విభాగాలతో సమన్వయం చేసుకోనుంది. ప్రస్తుత ఉఊఓఅ కౌన్సిల్ టర్మ్ ఫిబ్రవరి 11, 2026కు ముగుస్తుంది. ఆ తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశంఉంది.

ఇప్పటికి అయితే 300 వార్డులతో ఎన్నికలు జరిగితే, కాంగ్రెస్, ఃఖీూ, ఃఏఖ, ంఏఓఏఓ మధ్య తీవ్ర పోటీ జరుగుతుంది. 2020 ఎన్నికల్లో ఃఖీూ 56 సీట్లు, ఃఏఖ 48, ంఏఓఏఓ 44, కాంగ్రెస్ 2 సీట్లు సాధించాయి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఫేవరేట్ గా బరిలోకి దిగనుంది.

# రూ 315 కోట్లకు తాజా బంజారా సోల్డ్

హైదరాబాద్, డిసెంబర్ 11, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో కీలక ఒప్పందం జరిగింది. ప్రఖ్యాత తాజ్ బంజారా హోటల్‌ను అరబిందో గ్రూప్‌కు చెందిన ఆరో రియాల్టీ రూ. 315 కోట్లకు కొనుగోలు చేసింది. 16,645 చదరపు యార్డ్స్‌లో విస్తరించి ఉన్న ఈ లగ్జరీ ప్రాపర్టీలో.. 1.22 లక్షల చదరపు అడుగుల బిల్ట్-అప్ ఏరియా ఉంది. ఈ లగ్జరీ హోటల్‌లో 270 గదులతో ఉన్నాయి. కాగా, ఈ ఏడాది ప్రారంభం నుంచి బంజారా హిల్స్‌లో రియల్ ఎస్టేట్ ధరలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఒప్పందం ప్రాధాన్యత సంతరించుకుంది.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో కీలక ఒప్పందం జరిగింది. నగరంలో ప్రఖ్యాత లగ్జరీ హోటళ్లలో ఒకటైన 'తాజ్ బంజారా'ను అమ్మేశారు. అరోబిందో గ్రూప్‌కు చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ.. ఆరో రియాల్టీ ఈ హోటల్ ప్రాపర్టీని రూ. 315 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ ఏడాది అక్టోబర్ 31న దీనికి సంబంధించిన లావాదేవీలు పూర్తైనట్లు సమాచారం. నగరంలో జరిగిన ముఖ్యమైన ఒప్పందాల్లో ఒకటిగా ఈ తాజ్ బంజారా డీల్ నిలిచిందని రియల్ ఎస్టేట్ నిపుణులు పేర్కొంటున్నారు. తాజ్ బంజారా కొనుగోలుకు స్టాంప్ డ్యూటీ కింద రూ. 17.3 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది.కాగా, హోటల్ బంజారా లిమిటెడ్ సంస్థకు చెందిన ఈ తాజ్ బంజారా.. 16,645 చదరపు యార్డ్స్ విస్తీర్ణం కలిగిన ల్యాండ్ పార్సల్‌లో ఉంది. ఇందులో బిల్ట్-అప్ ఏరియా 1.22 లక్ష చదరపు అడుగులు. ఈ హోటల్‌లో మొత్తం 270పైగా గదులు ఉన్నాయి. అయితే, గత రెండు సంవత్సరాలుగా పన్నులు చెల్లించకపోవడంతో.. ఈ ఏడాది ప్రారంభంలో జీహెచ్ఎంసీ అధికారులు తాజ్ బంజారాను లాక్ చేసినట్లు తెలుస్తోంది. అయితే కొంత మొత్తంలో పన్నులు చెల్లించడంతో తిరిగి ప్రారంభమైనట్లు సమాచారం.మరోవైపు, కొత్తగా కొనుగోలు చేసిన ప్రాపర్టీని ఆరో రియాల్టీ ఎలా ఉపయోగించుకోనుంది అనే విషయంపై ఆ కంపెనీ వివరాలు వెల్లడించలేదు. కాగా బంజారా హిల్స్.. హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటిగా ఉంది. ఇక్కడ విలాసవంతమైన నివాస ప్రాంతాలు, లగ్జరీ హోటళ్ళు, కార్పొరేట్ కార్యాలయాలు, ప్రీమియం రిటైల్ కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందింది. చాలా మంది ప్రముఖులు ఈ ప్రాంతంలోనే నివసిస్తారు. 2025 ప్రారంభం నుంచి బంజారాహిల్స్‌లో రియల్ ఎస్టేట్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కుష్మాన్ అండ్ వేక్‌ఫీల్డ్ డేటా ప్రకారం.. బంజారా హిల్స్‌లో ధరలు ఈ ఏడాది సుమారు 8 శాతం పెరిగాయి. సగటున చదరపు అడుగుకు రూ. 12,000? రూ. 15,000 పెరిగాయట.ఇంతకుముందు కూడా తాజ్ బంజారా లాంటి కీలక ఒప్పందాలు జరిగాయి. డిసెంబర్ 2న వీవర్క్ ఇండియా అనే కంపెనీ.. హైదరాబాద్ హైటెక్ సిటీలో ఉన్న స్కైవ్యూ 20 టెక్ పార్క్‌లో.. 1.75 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని ఐదు సంవత్సరాల కాలానికి లీజుకు తీసుకుంది. అందుకోసం రూ. 1.72 కోట్ల ప్రారంభ నెలవారీ అద్దె చెల్లించనుంది. అయితే ఇందులో రెండు అంతస్తుల స్థలాన్ని జేపీ మోర్గాన్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు 60 నెలల పాటు.. రూ. 4.38 కోట్ల ప్రారంభ నెలవారీ అద్దెకు సబ్-లీజుకు ఇవ్వడం గమనార్హం.

# కేటీఆర్ పుత్రోత్సాహం.. హిమాన్ష్ ఫస్ట్ ఎక్స్పీరియన్స్ వైరల్

హైదరాబాద్, డిసెంబర్ 11, కేటీఆర్.. తెలంగాణ ప్రజలకు పరిచయం అక్కరలేని పేరు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా, ఆయన కొడుకుగా.. కేటీఆర్ తెలంగాణకు ముఖ్యమైన మంత్రిగా పనిచేవారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. దీంతో ప్రస్తుతం పార్టీ వర్కింగ్ ప్రెడిసెంట్గా బాధ్యతలు చూసుకుంటున్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత పాత్ర పోషిస్తున్నారు. కేటీఆర్ వారసుడు.. కేసీఆర్ మనుమడు.. కల్వకుంట్ల హిమాన్షు కూడా 2023 ఎన్నికల సమయంలో పార్టీ తరఫున ప్రచారం చేశారు. అయితే చాలా మందికి ఆయన కేసీఆర్ ద్వారానే పరిచయం అయ్యాను. ముఖ్యమంత్రిగా ఏ కార్యం తలపెట్టినా మనుమడిని వెంట తీసుకెళ్లేవారు. భద్రాద్రి సీతారాముల కళ్యానానికి మనుమడితో తలంబ్రాలు పంపించారు. ఇది అప్పట్లో వివాదాస్పదమైంది. ఇదంతా ఎందుకంటే.. ఆ హిమాన్ష్ ఇప్పుడు అమెరికాలో చదువుకుంటున్నాడు. రాష్ట్రంలో చదువుకుంటున్న మయంలోనే ప్రతిభ చాటుకున్నాడు. ఇప్పుడు అమెరికాలో.. సొంతంగా ఉద్యోగం సాధించాడు.అమెరికాకు స్టూడెంట్గా వెళ్లిన హిమాన్షు ఇప్పుడు.. అక్కడే ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించాడు. తరగతి గదిలో విద్యార్థిగా ఉన్నప్పటి నుండి ఉపాధ్యాయుడిగా మారిన దశ ఆశ్చర్యకరమైనది, ఇది వ్యక్తిగతంగా ప్రత్యేక అనుభూతిని కలిగిందని హిమాన్షు ఎక్స్లో పోస్టు చేశారు. ఇక తన తొలి ఉద్యోగం అనుభవాన్ని లింక్డ్ ఇన్లో పోస్టు చేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.హిమాన్షు పోస్టుపై నెటిజన్లు స్పందిస్తున్నారు. తండ్రికిదగ్గ తనయుడు అని పోస్టులు పెడతున్నారు. గతంలో కేటీఆర్ కూడా అమెరికాల జాబ్ చేశాడని, తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడని, హిమాన్షు కూడా అమెరికాలో జాబ్ కొట్టాడని.. భవిష?యత్లో తెలంగాణ రాజకీయాల్లో రాణిస్తాడని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక చాలా మంది హిమాన్షుకు ఆల్ దిబెస్ట్ చెబుతూ పోస్టులు పెట్టారు.అమెరికాలో ఉన్నత విద్య పూర్తిచేసి, ఉద్యోగంలో అడుగుపెట్టడం హిమాన్షు కృషి, నేర్చుకునే ధోరణిని ప్రతిబింబిస్తోంది. ఈ మార్పు యువతకు ప్రేరణగా నిలవచ్చని భావిస్తున్నారు.

# సింగిల్ డిజిట్ కు టెంపరేచర్

హైదరాబాద్, డిసెంబర్ 11, తెలంగాణలో గురువారం నుంచి చలి తీవ్రత మరింత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మరో 5 రోజులు తీవ్రమైన చలిగాలులు వీస్తాయని తెలిపింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ముఖ్యంగా ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్ వంటి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గుతాయని వెల్లడించింది. చలి తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం పూట ప్రయాణాలు సాధ్యమైనంత వరకు వాయిదా వేసుకోవడం మంచిది అంటున్నారు. హైదరాబాద్, తెలంగాణలోని ఇతర ప్రాంతాలలో గురువారం నుండి చలి మరింత తీవ్రం కానుంది. రాబోయే ఐదు రోజులు తీవ్రమైన చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ , హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక నేడు గురువారం తెలంగాణలోని పలు జిల్లాల్లో తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. చాలా జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక జారీ చేసింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీల వరకు తగ్గుతాయని, దీంతో చలి మరింత పెరుగుతుందని వెల్లడించింది. నేడు, రేపు రెండు రోజులు తెలంగాణ వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో తీవ్రమైన చలి ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. హైదరాబాద్, దాని చుట్టుపక్కల జిల్లాలైన మేడ్చల్-మల్కాజ్గిరి, రంగారెడ్డి, మెదక్, భువనగిరిలలో కనిష్ట ఉష్ణోగ్రతలు 11ీఅ - 15ీఅ మధ్య నమోదయ్యే అవకాశం ఉంది. బుధవారం రాత్రి నుండి తెలంగాణ అంతటా చలిగాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. హైదరాబాద్లోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రత 6ీఅ వరకు పడిపోయే అవకాశం ఉండగా, రాష్ట్రంలోని పశ్చిమ, ఉత్తర జిల్లాలలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5ీఅ వరకు తగ్గవచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేశారు. ఈచలి గాలుల తీవ్రత మరో 5 రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు.గత 24 గంటలలో హైదరాబాద్, పరిసర జిల్లాలలోని అనేక ప్రాంతాలలో సింగిల్ డిజిట్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యల్పంగా మైనంబాద్ ప్రాంతంలో 6.6 కనిష్ట ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఇబ్రహీంపట్నం 7.7, ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్, శెరిలింగంపల్లి 8.4, రాజేంద్రనగర్ 9.2, మౌలాలి 9.4, బీహెచ్ఈఎల్ 10.5, గచ్చిబౌలి 11.4, కుత్బుల్లాపూర్ 11.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగితా ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు 12-13 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయి.ఈ చలికాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలని.. మరీ ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు,అనారోగ్యంతో ఉన్నవారు చలి నుంచి కాపాడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వెచ్చని దుస్తులు ధరించడం, వేడి పానీయాలు తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చలిగాలుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు

# రేవంత్ సర్కార్ సరికొత్త రికార్డు..

## బీఆర్ఎస్ హయాం కంటే రెట్టింపు, 2 ఏళ్లలో రూ.1685 కోట్లు పంపిణీ

హైదరాబాద్, డిసెంబర్ 11, తెలంగాణ ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీకి సంబంధించి అరుదైన మైలురాయిని అందుకుంది. అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో 3.76 లక్షల మంది లబ్ధిదారులకు డబ్బులు అందించించి. ఆపదలో ఉన్నవారికి ఏకంగా రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయం అందించింది. ఇక గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నిధులతో పోలిస్తే.. ఇది దాదాపు రెట్టింపు అని అధికార వర్గాలు వెల్లడించాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇటీవలె రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ.. తాజాగా ప్రభుత్వం ముఖ్యమైన రికార్డును అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త రికార్డును దక్కించుకుంది. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి 2025 డిసెంబర్ 6వ తేదీ వరకు గత రెండేళ్లలో మొత్తం 3,76,373 మంది లబ్ధిదారులకు రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయాన్ని అందించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.ఇక గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు.. ఏటా సగటున రూ. 450 కోట్లు మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ అయ్యేది. కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి సగటున రూ. 850 కోట్ల మేర నిధులను వెచ్చించినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతటి ప్రాధాన్యత ఇస్తోందో స్పష్టం చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇక సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సహాయం రెండు ప్రధాన విధానాల్లో అందుతోంది. మొదటిది లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) విధానం ద్వారా 27,421 మంది లబ్ధిదారులకు రూ. 533.69 కోట్ల సహాయాన్ని అందించారు. ఈ సహాయం నిమ్స్, ఎంఎన్జే క్యాన్సర్ ఆస్పత్రి వంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించేందుకు విడుదల చేశారు. ఈ లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో ఎక్కువగా కేసులు మంజూరు కావడం వల్ల పేదలకు అత్యాధునిక వైద్య సేవలు ఆర్థిక భారం లేకుండా అందుబాటులోకి వచ్చాయని సర్కార్ పేర్కొంది.ఇక రెండో మార్గం.. వివిధ రకాల అనారోగ్యం, రోగాలతో ప్రైవేటు లేదా కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న వారు.. అక్కడ ట్రీట్మెంట్ ఖర్చులు చెల్లిస్తారు. ఆ తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుని.. తిరిగి పొందే రీయింబర్స్మెంట్ విధానం ద్వారా అందిస్తున్నారు. ఈ విధానంలో గత 2 ఏళ్లలో రాష్ట్రంలో 3,48,952 మందికి రూ.1,152.10 కోట్లు అందించినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.మరోవైపు.. సీఎంఆర్ఎఫ్ నిధుల పంపిణీ ప్రక్రియలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటిస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో ఏ ఒక్క దళారీ డబ్బులు దండుకునే అవకాశం లేకుండా దరఖాస్తులను పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే స్వీకరిస్తున్నట్లు తెలిపాయి. ఆధార్ ధృవీకరణ తర్వాత.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుడి పేరు, బ్యాంక్ ఖాతా వివరాలతో జారీ చేస్తున్నట్లు వెల్లడించాయి.సాధారణంగా సంవత్సరానికి రూ. 1.60 లక్షల లోపు కుటుంబ ఆదాయం ఉన్న తెలంగాణ నివాసితులు ఈ పథకానికి అర్హులు అని ప్రభుత్వం తెలిపింది. ఆరోగ్యశ్రీ పథకానికి అదనంగా పనిచేస్తున్న ఈ సీఎం సహాయ నిధి.. అనారోగ్యం కారణంగా ఆర్థికంగా కుంగిపోయే కుటుంబాలకు గొప్ప భరోసా ఇస్తూ.. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోంది.

# పోలింగ్ సరలీని పరిశీలించిన కలెక్టర్

సూర్యాపేట మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే 8 మండలాల్లో పోలింగ్ సరళిని కలెక్టరెట్ మీటింగ్ హాల్ లో, వి సి హాల్ లోని పోలింగ్ మానిటరింగ్ సెల్ లో ఏర్పాటు చేసిన ఎల్ ఈ డి స్క్రీన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మొదటి విడత ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు జిల్లా కలెక్టర్. ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు

## ఆ నగరం చుట్టూ 70 కి.మీ రింగు రోడ్డు..

## మార్చిలో పనులు ప్రారంభం, మారనున్న రూపురేఖలు

వరంగల్, డిసెంబర్ 11, వరంగల్ నగరానికి మహర్దశ పట్టనుంది. దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న 70 కిలోమీటర్ల రింగురోడ్డు నిర్మాణానికి వచ్చే ఏడాది మార్చి నాటికి శంకుస్థాపన జరగనుంది. మిగిలిన 41 కిలోమీటర్ల దక్షిణ భాగం నిర్మాణంపై కేంద్రం సానుకూలత చూపడంతో.. ఔఊ-563 విస్తరణతో కలిపి ఈ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.తెలంగాణ రెండో రాజధానిగా రూపుదిద్దుకుంటున్న వరంగల్ పట్టణానికి మహర్దశ పట్టనుంది. నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి త్వరలోనే మోక్షం లభించనుంది. ఇటీవల నర్సంపేటలో జరిగిన ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు కల్లా వరంగల్ రింగురోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణంపై ఆశలు చిగురించాయి. 70 కిలోమీటర్ల మేర ప్రతిపాదించబడిన ఈ రింగురోడ్డులో.. గతంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా కేవలం 29 కిలోమీటర్ల ఉత్తర భాగం మాత్రమే పూర్తి అయింది. మిగిలిన 41 కిలోమీటర్ల దక్షిణ భాగం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఇంతకాలం కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించలేదు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్రం పరిశీలనలోకి తీసుకుంది.ఉమ్మడి రాష్ట్రంలోనే వరంగల్ నగరం చుట్టూ 70 కిలోమీటర్ల రింగురోడ్డు ప్రతిపాదన వచ్చింది. ఆ సమయంలో జిల్లాల్లో అవుటర్ రింగురోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలు లేవు. నేషనల్ హైవే-163 రహదారి ములుగు-ఏటూరునాగారం మీదుగా ఛత్తీస్గఢ్లోని భూపాలపట్నానికి వెళ్లాల్సి రావడంతో వరంగల్ నగరం మధ్యలో ట్రాఫిక్కు ఆటంకం కలగకుండా ఉండేందుకు బైపాస్ నిర్మాణం ఆలోచన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవుటర్ రింగురోడ్డు ఆలోచనను కేంద్రానికి చెప్పగా.. ఎన్హెచ్-163 రెండు రాష్ట్రాల మధ్య కీలకమైన రోడ్డు కావడంతో మొత్తం ఔటర్ను చేపట్టలేమని కేంద్రం తెలిపింది. కేవలం బైపాస్ అవసరమైన భాగం వరకు మాత్రమే అంటే 29 కిలోమీటర్ల అవుటర్ రోడ్ నిర్మాణానికి ఎన్హెచ్ఏఐ అంగీకరించి పూర్తి చేసింది. జగిత్యాల మీదుగా ఖమ్మం వైపు వెళ్లే ఔఊ-563 రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ రహదారి కూడా వరంగల్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నందున భవిష్యత్తులో మళ్లీ ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలో మళ్లీ బైపాస్ ఆలోచన చేయాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం మిగిలి ఉన్న అవుటర్ దక్షిణ భాగం నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్రాన్ని కోరింది. దీంతో ఔఊ-563 నాలుగు లైన్ల విస్తరణ పనులతో కలుపుకొని బైపాస్ స్థానంలో రింగురోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు అందాయి. మిగిలిన 41 కిలోమీటర్లలో సుమారు 33 కిలోమీటర్ల అవుటర్ భాగం నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ 70 కిలోమీటర్ల రింగురోడ్డు పూర్తి అయితే వరంగల్ పట్టణం మరింత అభివృద్ధి చెందనుంది.

# హైదరాబాద్ గ్లోబల్ సినీ హబ్.. రేవంత్ తో చిరంజీవి ప్లాన్!



హైదరాబాద్, డిసెంబర్ 11, హైదరాబాద్లోని ఫ్యూచర్ సిటీలో రెండు రోజులునిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబస్ సమ్మిట్ ముగిసింది. రెండో రోజు అనేక మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. భారీగా పెట్టుబడులకు వ్యాపారులు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. ఇక ఈ సమ్మిట్కు సినిమా ఇండస్ట్రీ ప్రతినిధిగా వచ్చానని చెప్పిన చిరంజీవి తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి విజన్ను ప్రశంసించారు. ఇండస్ట్రీ విజన్ చాలా బాగుందని పేర్కొన్నారు. హైదరాబాద్లో సల్మాన్ ఖాన్, అజయ్ దేవగన్ వంటి ప్రముఖులు ఆధునిక స్టూడియోలను ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.గ్లోబల్ సమ్మిట్ వేదికపై అన్ని భాషల సినిమాలకు స్థానమివ్వాలని, హైదరాబాద్ను అంతర్జాతీయ స్థాయిలో ఒక సినిమా హబ్గా తీర్చిదిద్దాలని రేవంత్ రెడ్డి సంకల్పం ప్రతిష్ఠాత్మకమైందని చిరంజీవి అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కూడా వినోద రంగ అభివృద్ధికి వేవ్స్ కార్యక్రమం ద్వారా సహకారం అందిస్తున్నారు.సినీరంగానికి సంబంధించిన 24 శాఖలకు సంబంధించిన నైపుణ్య అభివృద్ధి కోసం ప్రత్యేక శిక్షణ సంస్థ అవసరమని చిరంజీవి సూచించారు. దీనితో తెలంగాణ వినోద రంగంలో యువ ప్రతిభలకు మంచి అవకాశాలు లభిస్తాయని విశ్వసిస్తున్నారు. హైదరాబాద్ అందుబాటులో ఉన్న వనరులు, ట్రాన్స్పోర్ట్, మల్టీ లాంగ్వేజ్ కారణంగా గ్లోబల్ సినిమాల షూటింగ్కి అనువైన వాతావరణమని మెగాస్టార్ అభిప్రాయపడ్డారు.ఈ విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సినీ పరిశ్రమపై గౌరవం, వారి విజయం ప్రశంసలను మెగా స్టార్ చిరంజీవి ముఖ్యంగా ప్రచారం చేశారు.రెండు రోజుల కార్యక్రమం సక్సెస్ అయింది. మొదటి రోజు 3 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, రెండో రోజు మరో రూ.2 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయి. ఈమేరకు దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. మొత్తంగా సీఎం రేవంత్ తన 2047 విజన్ డాక్యుమెంట్తో పెట్టుబడిదారులను ఆకట్టుకున్నారు.

కోర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా..

తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమిట్లో అంచనా వేసిన రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటులో రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన ప్రణాళికలు ప్రతిపాదించబడ్డాయి. ఈ అభివృద్ధి వ్యూహం 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.డాక్యుమెంట్లో రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి (కోర్: నగర పరిసరాలు, ప్యూర్: పెద్ద పట్టణాలు, రేర్: గ్రామీణ వ్యవసాయ ప్రాంతాలు) ప్రతి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఈ విధానం పేదరిక నిర్మూలన, పెట్టుబడుల ఆకర్షణ, పాలనా పారదర్శకత వంటి అంశాలను కేంద్రీకరించి సమగ్ర సాంకేతిక, సామాజిక ప్రగతిని లక్ష్యంగా పెట్టుకున్నది.తయారీకి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లక్షల మందికి పైగా ప్రజలను సలహా కోసం అనుమతించి, అభిప్రాయాలు సేకరించింది. ప్రజల భాగస్వామ్యం కారణంగా ఈ డాక్యుమెంట్ నమ్మదగిన, సమర్థవంతమైన మార్గదర్శకంగా నిలిచి, తెలంగాణ అభివృద్ధి పథం అంతర్జాతీయ పాఠ్యాంశంగా మారడం సాధ్యమవుతుందన్న విశ్వాసం ఉంది.సమిట్లో పాల్గొన్న అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు, పారిశ్రామిక వేత్తలు తెలంగాణ మోడల్ను విశిష్టతగా అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, పెట్టుబడుల అందుబాటు వద్ధి, సాంకేతిక పరిజ్ఞాన వాతావరణం ప్రతిష్ఠాత్మకంగా పొందుపరిచారు. భారత్ ఫ్యూచర్ సిటీ, డ్రైపోర్ట్, బుల్లెట్ రైలు ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్లు వంటి ఆధునిక మౌలిక నిర్మాణాలు రాష్ట్ర ప్రగతికి కీలక మార్గదర్శకాలుగా మారతాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రాజెక్టులు పెట్టుబడులు, పరిశోధన, ప్రగతి వాతావరణాల్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.వివిధ వర్గాల సంక్షేమం, ఆరోగ్యం, విద్య, నైపుణ్య అభివృద్ధి, జీవనోపాధి విషయాలను ప్రధాన ప్రముఖ అంశాలుగా ఉంచి సమగ్ర సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల శుభ్రత, టూరిజం అభివృద్ధి వంటి రంగాలు కూడా దీర్ఘకాలిత లక్ష్యాలుగా పేర్కొన్నాయి.ప్రభుత్వం పలు కంపెనీలతో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చి, వ్యాపార వాతావరణాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటోంది. తెలంగాణలో అభివృద్ధితో ప్రతి ప్రాంతానికి, ప్రతి వర్గానికి అవకాశాలు అందాలని స్పష్టంగా భావిస్తోంది. మొత్తంగా రేవంత్ విజన్ డాక్యుమెంట్ జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు, వ్యాపారుల ప్రశంసలు అందుకోవడంతోపాటు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను రాబట్టింది.


# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సంగారెడ్డి జిల్లా : పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ ను వెనక నుంచి కారు ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామచంద్రపురం పరి ధిలోని బీరంగూడ మల్లికార్జుననగర్ కాలనీకి చెందిన మొగులప్ప (58), మేస్త్రీ మహిపాల్ తో కలిసి బైక్ పై పటాన్ చెరు నుంచి పాశమైలారం వెళ్తు న్నాడు. ఇస్నాపూర్ ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఓ క్రెటా కారు ముందు వెళ్తున్న బెలోనో కారును ఢీకొని ముందు వెళ్తున్న బైక్ ను ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న మహిపాల్ కు స్వల్ప గాయాలవ్వగా వెనకాల కూర్చున్న మొగులప్పకు తీవ్ర గాయా లయ్యాయి. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొం దుతూ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్ చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## జాతీయ రహదారిపై రద్దీ

చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువయింది. మొదటి విడత ఎన్నికల్లో భాగంగా పట్టణం నుండి వాహనదారులు పల్లెబాట పట్టారు. హైదరాబాద్ నుండి నల్గొండ సూర్యాపేట మిర్యాలగూడ ఖమ్మం లకు ఆర్టీసీ బస్సుల్లో ప్రైవేట్ వాహనాల్లో ఓటర్లు భారీగా బయలుదేరారు

# తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు సిపి బ్రౌన్ -నేడు ఆయన వర్ధంతి



మన సంపదను దోచేసిన తెల్ల దొరలే కాదు.. మన సాహిత్యాన్ని కాపాడిన మనసున్న దొరలూ ఉన్నారు. వారిలో సిపి బ్రౌన్ ముందువరుసలో ఉంటారు.తొలి తెలుగు శబ్ద కోశమును సిపి బ్రౌన్ (చార్లెస్ ఫిలిప్ బ్రౌన్) పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. తెలుగు జాతికి సేవ చేసిన నలుగురు ఆంగ్లేయులలో ఒకరిగా బ్రౌన్ ను పరిగణిస్తారు.ఉద్యోగ రీత్యా భారత దేశానికి వచ్చిన ఈ విదేశీయుడు తెలుగు వాక్యాన్ని ఆంగ్లం కబళిస్తున్న ఆ రోజుల్లోనే తెలుగు నేర్చుకున్నారు. కనుమరుగయ్యే స్థితిలో ఉన్న తెలుగుని పునః ప్రతిష్ట చేశాను అని ఆయనే చెప్పుకున్నాడు కూడా.మద్రాసులో ఉద్యోగం చేసే సమయంలో తెలుగు మాట్లాడటం తప్పని సరి అయ్యింది. నాడు తెలుగు నేర్చుకోవటానికి సరైన విధానాలు, పద్ధతులు లేనందున పండితుల వద్ద స్వయంగా తెలుగులో శిక్షణ పొందాడు.అంతేకాదు, తెలుగులో పాండిత్యాన్ని సంపాదించి, తెలుగు నిఘంటువుతో సహా అనేక రచనలు చేశాడు. ఆంధ్ర భాషోద్ధారకుడు అని గౌరవించబడిన మహానుభావుడు.బ్రౌన్ తెలుగు భాషాభిమానే కాకుండా మానవతావాది కూడా. తన సొంత ఆదాయంతో కడప, మచిలీపట్నం ప్రాంతాలలో పాఠశాలలను నిర్మించాడు. పండితులకు, విద్వాంసులకు జీత భత్యాలు కూడా తానే స్వయంగా చెల్లించే వాడు. ఆ కారణంగా అప్పుల పాలు కూడా అయ్యాడు. తర్వాత ఉద్యోగం కూడా పోగొట్టుకున్నాడు.వేమన పద్యాలను సేకరించి, ప్రచురించి, ఆంగ్లంలో అనువదించి ఖండాంతర వ్యాప్తి చేశాడు. నలచరిత్ర, ఆంధ్రమహాభారతం, శ్రీమద్ భాగవతం లను ప్రచురించాడు. అవే కాకుండా పలు గ్రంథాలకు తెలుగు మరియు ఆంగ్ల భాష లో ప్రచురణ భాగ్యం కల్పించాడు.వేమన, సుమతి శతకాలతో పాటుగా పల్నాటి యుద్ధం లాంటి చారిత్రిక కావ్యాలను నన్నయ్య, తిక్కన, గౌరన, శ్రీనాథుడు, పోతన, పెద్దన, రామరాజ భూషణుల కృతుల పరిష్కరణ - ప్రచురణల ముద్రింపచేసాడు.లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగు కోర్సును కూడా ప్రారంభించాడు. కడపలో భవనం నిర్మించుకుని సాహితీ వ్యాసంగాన్ని ఏర్పాటు చేశాడు. విరివిగా దానధర్మాలు చేసేవాడు.తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వ్యాకరణ గ్రంథాలు రచించారు. “ఆంధ్ర గీర్వాణ ఛందము” అనే పుస్తకం తామే స్వయంగా రచించాడు. నాటి తెలుగు కవులు, సాహిత్య విమర్శకులు అందరి అభినందనలను , ప్రశంశలను అందుకున్నాడు . తెలుగు భాషకు ఇంత సేవ చేశాడు కనుకనే బ్రౌన్ విదేశీయుడు అయినా, ఆంధ్రుల అభిమానాన్ని చూరగొన్నాడు. ఇప్పటికీ కొన్ని పాఠశాలల్లో బ్రౌన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పోటీలు నిర్వహిస్తున్నారు.తెలుగు భాష గొప్పతనం తెలియాలి అంటే తెలుగు రచనలు చదవాలి, తెలుగు సంస్కృతి గురించి తెలియాలి. ఎందరో మహానుభావులు ఎంతో శోధించి, సాధించి మనకోసం ఎన్నో గ్రంథాలు, పురాణాలు, పుస్తకాలు, కావ్యాలు రచించారు మన తెలుగు వారి కోసం. అలాంటి మన తెలుగు నీ మనమే కాదనుకుని పరిస్థితి వచ్చింది. మన తెలుగుని మనమే కాపాడుకుందాం. రండి మనం అందరం ముందడుగు వేద్దాం...జై తెలుగు తల్లి! జీవిత విశేషాలు ..సి.పి.బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. ఈయన తండ్రి డేవిడ్ బ్రౌన్ పేరొందిన క్రైస్తవ విద్వాంసుడు. తండ్రి మరణించిన తరువాత బ్రౌను కుటుంబం ఇంగ్లండు వెళ్ళిపోయింది. బ్రౌను అక్కడే హిందూస్థానీ భాష నేర్చుకున్నాడు. తరువాత 1817 ఆగష్టు 4 న మద్రాసు లో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించాడు.1820 ఆగష్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పనిచేసినపుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయ్యింది. అయితే తెలుగు నేర్చుకోడానికి సులభమైన, శాస్త్రీయమైన విధానం లేకపోవడం వలన, పండితులు తమ తమ స్వంత పద్ధతులలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు ఈ విధంగా తెలుగు నేర్చుకోవడం ఇబ్బందిగా ఉండేది. భాష నేర్చుకోవడం లోని ఈ ఇబ్బంది, బ్రౌనును తెలుగు భాషా పరిశోధనకై పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, ఓ నిఘంటువు, ఏర్పడడానికి దారితీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైనచోట్ల పనిచేసి, 1826 లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి అక్కడే స్థిర నివాసమేర్పరచుకొన్నాడు. అక్కడ ఒక బంగళా కొని, సొంత డబ్బుతో పండితులను నియమించి, అందులో తన సాహితీ వ్యాసంగాన్ని కొనసాగించాడు. అయోధ్యాపురం కృష్ణారెడ్డి అనే ఆయన ఈ వ్యవహారాలను పర్యవేక్షిస్తూ ఉండేవాడు కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థులకు ఉచితంగా భోజనవసతి కూడా కల్పించాడు. దానధర్మాలు విరివిగా చేసేవాడు. వికలాంగులకు సాయం చేసేవాడు. నెలనెలా పండితులకిచ్చే జీతాలు, దానధర్మాలు, పుస్తక ప్రచురణ ఖర్చుల కారణంగా బ్రౌను ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాడు. అప్పులు కూడా చేసాడు. 1834లో ఉద్యోగం నుండి తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో కంపెనీలో పర్షియను అనువాదకుడిగా ఇండియా వచ్చాడు. బ్రౌను మానవతావాది. 1832-33లో వచ్చిన గుంటూరు కరువు లేదా డొక్కల కరువు లేదా నందన కరువు సమయంలో ప్రజలకు బ్రౌను చేసిన సేవలు ప్రశంసలందుకున్నాయి. ఆ సమయంలో కరువును కరువుగా కాక కొరతగా రాయాలని అధికారులు చెప్పినా, అలానే పేర్కొనడంతో వారి అసంతృప్తిని ఎదుర్కొన్నాడు. పదవీ విరమణ తరువాత 1854లో లండన్‌లో స్థిరపడి, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితుడైనాడు. బ్రౌన్ 1884 డిసెంబర్ 12 న తన స్వగృహము 22 కిల్డారే గార్డెన్స్, వెస్ట్‌బార్న్ గ్రోవ్, లండన్ లో అవివాహితునిగానే మరణించాడు. ఈయనను కెన్సెల్ గ్రీన్ స్మశానంలో సమాధి చేశారు.

బ్రౌన్ స్మృతి చిహ్నంగా, కడపలో ఆయన నివసించిన బంగళా స్థలంలో ప్రభుత్వము, ప్రజలు సంయుక్తంగా గ్రంథాలయాన్ని నిర్మించారు. వివిధ సంస్థలు, వ్యక్తులు గ్రంథాలను విరాళంగా ఇచ్చారు. ప్రస్తుతం ఇది భాషా,సాహిత్య పరిశోధనా కేంద్రంగా ద్రవిడ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పని చేస్తోంది.

# హాస్యనటుడు, నూటొక్క జిల్లాల అందగాడు నూతన్ ప్రసాద్ -నేడు ఆయన జయంతి



హాస్యనటుడు, నూటొక్క జిల్లాల అందగాడు నూతన్ ప్రసాద్ ఆయన అసలు పేరు తడినాధ వరప్రసాద్. 1970వ, 80వ దశకములో తెలుగు సినిమా రంగములో ప్రసిద్ధి చెందిన హాస్య నటుడు, ప్రతినాయకుడు.నూతన్ ప్రసాద్ 1945, డిసెంబర్ 12న కృష్ణా జిల్లా కైకలూరులో జన్మించాడు. బందరులో ఐటిఐ చదివిన ప్రసాద్, నాగార్జునసాగర్, హైదరాబాదులో ఉద్యోగాలు చేశాడు.ఎచ్ఎఎల్ లో ఉద్యోగం చేస్తున్న సమయంలో రంగస్థల నటుడు, దరశ్శకుడైన భాను ప్రకాష్ పరిచయం అయ్యాడు. భాను ప్రకాష్ స్థాపించిన ‘కళారాధన’ సంస్థ తరపున ప్రదర్శించిన ‘వలయం’, ‘ గాలివాన’, ‘కెరటాలు’ వంటి నాటకాలు ద్వారా నూతన్ ప్రసాద్ నాటకరంగానికి పరిచయమయ్యాడు. ఎ.ఆర్.కృష్ణ దర్శకత్వంలో మాలపల్లి 101 సార్లు ప్రదర్శించాడు.1973 లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి అక్కినేని నాగేశ్వరరావు నటించిన అందాల రాముడు చిత్రంతో చిత్రరంగ ప్రవేశము చేశాడు. ఆ తరువాత నీడలేని ఆడది మొదలైన చిత్రాలలో నటించినా, ఈయనకు తొలి గుర్తింపు ముత్యాల ముగ్గు చిత్రంలో రావుగోపాలరావుతో పాటు ప్రతినాయకునిగా నటించడముతో వచ్చింది. ఈ చిత్రము విజయముతో తదుపరి అనేక చిత్రాలలో ప్రతినాయకుని పాత్రలు వచ్చాయి. అవన్నీ ఈయన తనదైన శైలిలో పోషించాడు. ఈయన తనదైన శైలిలో పలికే సంభాషణలతో ప్రతినాయక పాత్రలకు హాస్యవన్నె లద్దారు. అనేక చిత్రాలలో అగ్ర నటులైన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఘట్టమనేని కృష్ణ, చిరంజీవి సరసన హాస్య, ప్రతినాయక, సహాయ మొదలైన విభిన్న పాత్రలు పోషించాడు. ఒక చిత్రంలో కథానాయకునిగా కూడా నటించాడు.నూతన్ ప్రసాద్ సైతాన్గా నటించిన రాజాధిరాజు చిత్రముతో ఈయన నట జీవితము తారాస్థాయికి చేరుకొన్నది. 1984 లో సుందరి సుబ్బారావు చిత్రంలో నటనకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2005 లో ఎన్టీఆర్ పురస్కారం లభించింది. తన 365వ సినిమా ‘బామ్మమాట బంగారుబాట’ చిత్రీకరణ సమయంలో జరిగిన ప్రమాదంలో గాయపడి కొంతకాలం నటజీవితామనికి దూరంగా ఉన్నా తిరిగి కోలుకుని నటించడం మొదలెట్టి, 112 సినిమాలలో నటించాడు. కాళ్ళు అచేతనావస్థలో ఉండిపోయిన కారణంగా పరిమితమైన పాత్రలనే పోషించగలిగాడు. ‘దేశం చాలా క్లిష్టపరిస్థితిలో ఉంది’ ‘నూటొక్క జిల్లాల అందగాడిని’ అనే డైలాగులు ప్రేక్షకాదరణ పొందాయ. ఎన్ని వైవిధ్యమైన పాత్రలు, ఏ ప్రాత పోషించినా ప్రాణం పోసేవాడు.. ప్రసాద్ దాదాపు 365 సినిమాల్లో నటించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.కొద్ది రోజులు రవీంద్ర భారతికి ఇన్‌ఛార్జ్ గా ఉన్నాడు. వ్యక్తిగతంగా తెలుగుదేశం పార్టీ అభిమాని.మార్చి 30, 2011 బుధవారం హైదరాబాదులో అనారోగ్యంతో కన్నుమూశాడు.

# మంథని మండలంలోని జీపి పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

## -ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణ...

## పోలింగ్ ప్రక్రియ పై ఆరా



మంథని రామగుండం కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పరిశీలించారు. గురువారం మంథని మండలం గుంజపడుగు, నాగారం, చిల్లపల్లి, వివిధ పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. ఓటింగ్ తరువాత, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి తరువాత కూడా ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగుతున్నదా అనే అంశంపై ప్రత్యక్షంగా ఆరా తీసిన కమిషనర్, పోలింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు అందించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సందర్భంలో ఓటర్లతో కూడా కమిషనర్ మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల శాంతి భద్రత కోసం పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, ఓటర్లు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.

# ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్జయశంకర్



భూపాలపల్లి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం జిల్లాలోని గణపురం మండలంలోని జెడ్పీ ప్రాథమికోన్నత పాఠశాల, గాంధీనగర్‌లోని సిఎస్ఐ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉదయం 10 గంటలకు గంటలకు నమోదైన పోలింగ్ శాతం, కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతున్నదా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించి పోలింగ్ స్టేషన్ సందర్శన రిజిస్టరులో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని మొదటి విడత జరుగుతున్న గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాల్లో గ్రామ పంచాయతి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఉదయం నుండి మంచి ఓటు హక్కు వినియోగానికి వస్తున్నారని, ఇంకా ఓటు వేయని అర్హులందరూ మధ్యాహ్నం 1 గంటకు ముందుగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవు తుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడిన రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ



మంథని మండలం గుంజపడుగు గ్రామంలోగ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సందర్భంగా తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వృద్ధురాలితో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆప్యాయంగా మాట్లాడి ఆమె ఓటర్ గుర్తింపు వివరాలు, వార్డ్ సమాచారం తెలుసుకున్నారు. ఓటు ఎక్కడ పోలింగ్ బూత్ లో వినియోగించుకోవాలో తెలపడం జరిగింది. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే అక్కడున్న పోలీసు సిబ్బందిని సహాయం చేస్తారని సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు, ప్రతి ఓటరు స్వేచ్ఛగా, భయభ్రాంతులు లేకుండా ఓటు వేయడానికి సమగ్రంగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

# బ్యాలెట్ పత్రాన్ని చింపేసిన వ్యక్తిపై కేసు నమోదు

రంగారెడ్డి శంషాబాద్లో బ్యాలెట్ పత్రాన్ని చింపేసిన వ్యక్తిపై కేసు నమోదు అయింది. వెల్దండ మండలం కుప్పగండ్ల పంచాయతీలో ఓ వార్డు అభ్యర్థికి గుర్తు కేటాయించకపోవడంతో పోలింగ్ నిలిచిపోయింది. మహబూబాబాద్ మండలం అమనగల్లో పోలింగ్ కేంద్రాల వద్ద అభ్యర్థులు ఓటర్ల కాళ్లు మొక్కి ఓటు వేయాలని వేడుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా జాడి జమాల్పూర్ లో ఇద్దరు పేషెంట్లు అంబులెన్స్లో వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి సంగారెడ్డి తహసిల్దార్ జయరాం సైకిల్ తొక్కుకుంటూ వచ్చారు.

# మలక్ పేట్ గంజ్ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి కవిత

మలక్ పేట్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం నాడు మలక్ పేట్ గంజ్ ను సందర్శించి హమాలీలు, వ్యాపారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.కవిత మాట్లాడుతూ పాత హైదరాబాద్ కు కిరాణా సామాగ్రి సరఫరాకు ఈ గంజ్ ప్రధాన కేంద్రంగా ఉండే. ఇక్కడ చాలా పెద్ద ఎత్తున వ్యాపారం జరుగుతుండే. ఇప్పుడు కాస్త తగ్గింది. వేరే మార్కెట్ యార్డ్ లు పెరగటం, ట్రాన్స్ పోర్ట్ సౌకర్యాలు పెరగటంతో వ్యాపారం కాస్త తగ్గింది. అయినప్పటికీ ఇప్పటికీ హైదరాబాద్ లో మలక్ పేట్ గంజ్ పెద్ద మార్కెట్ యార్డ్ గా ఉందని అన్నారు.

ఇక్కడి హమాలీల కోసం కేర్ తీసుకోవటం మంచి విషయం. మన వాళ్ల కన్నా కూడా ఇతర రాష్ట్రాల హమాలీలే ఇక్కడ ఎక్కువగా ఉన్నారు. ఐతే ఇక్కడ శానిటేషన్ మీద జీహెచ్ఎంసీ వాళ్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. లైట్లు, డ్రైనేజీ వ్యవస్థ బాగుండేలా చర్యలు చేపట్టాలి. ఫ్యూచర్ లో పెద్ద మార్కెట్ కోహెడకు వెళ్లినప్పటికీ ఇక్కడ కూడా మార్కెట్ ఇలాగే కొనసాగుతుంది. 42 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ మార్కెట్ లో కనీస సౌకర్యాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్ననని అన్నారు.

# రెండు నిమిషాల వీడియోలతో చాయ్ షాట్స్

హైదరాబాద్ తెలుగు డిజిటల్ ఎంటర్టైన్మెంట్ రంగంలో పాపులర్ అయిన చాయ్బిస్కెట్ సంస్థ 'చాయ్ షాట్స్' పేరుతో కొత్త ఓటీటీ వేదికను మొదలుపెట్టింది. షార్ట్ సిరీస్ కంటెంట్ ప్రొడక్షన్ ప్రధానంగా ఈ ఓటీటీ పనిచేయనుంది. 'చాయ్ షాట్స్' ఓటీటీ లాంచ్ చేశారు. ఈ వేడుకలో రానా దగ్గుబాటి, అగ్ర నిర్మాత వై.రవిశంకర్ తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాయ్ బిస్కెట్ శరత్ మాట్లాడుతూ 'చాయ్ షాట్స్ని మేము రెండు నెలల క్రితం లాంచ్ చేశాం. మంచి రెస్పాన్స్ వచ్చింది. చైనా, యుఎస్, కొరియా, జపాన్ వంటి దేశాల్లో షార్ట్ సిరీస్ కంటెంట్కు మంచి డిమాండ్ ఉంది. ఇండియాలో తొలిసారి ఈ కాన్సెప్ట్ ప్రధానంగా ఈ ఓటీటీ ప్లాట్ఫామ్ను లాంచ్ చేస్తున్నాం. ప్రస్తుతం తెలుగులో స్ట్రీమ్ చేస్తున్నాం. త్వరలో అన్ని భాషల్లో లాంచ్ చేస్తాం' అన్నారు. కెరీర్ ఆరంభం నుంచి కొత్త కంటెంట్కు ప్రాధాన్యం ఇస్తున్నామని, సరికొత్త ఫీచర్తో చాయ్షాట్స్ను లాంచ్ చేశామని, తెలుగు డిజిటల్ మీడియాలో ఇదొక ప్రయోగమని చాయ్ బిస్కెట్ అనురాగ్ రెడ్డి తెలిపారు. ఈ ఓటీటీలో హీరో రానాతో పాటు స్విగ్గీ, రెడ్బస్, ఫిజిల్వాలా, రాపిడో, డార్విన్బాక్స్, విర్జియో వంటి సంస్థలు ఇన్వెస్టర్లుగా ఉన్నారు.

## ప్రశాంతంగా తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు

### సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణ

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న 05 మండలాల్లోని కరీంనగర్ రూరల్ మండలంలోని ముగ్ధంపూర్, చెర్లబూత్కూర్, దుబ్బపల్లి, చామనపల్లి, ఫకీర్ పేట్, జూబ్లీ, నగునూరు పలు పోలింగ్ కేంద్రాలను ఈరోజు సందర్శిస్తున్నారు.?ఎన్నికల నిర్వహణకు కేటాయించిన సిబ్బంది పనితీరును, పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని అధికారులకు, సిబ్బందికి సీపీ సూచించారు.?ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలను తీసుకోవడం, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.?తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా పర్యవేక్షించడంలో కరీంనగర్ పోలీస్ యంత్రాంగం నిమగ్నమై ఉందని సీపీ ఈ సందర్భంగా తెలిపారు.

# తిరుమలలో ప్రయోగాత్మకంగా రిసైకిల్ మిషన్ల ఏర్పాటుపై అదనపు ఈవో సమీక్ష

తిరుమల పర్యావరణ పరిరక్షణలో భాగంగా రిసైకిల్ మిషన్ల ఏర్పాటుపై గురువారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.సెప్టెంబర్ నెలలో ప్రయోగాత్మకంగా తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-5 (ఖంఅ-5) లో ఏర్పాటు చేసిన రెక్లెయిమ్ డిపాజిట్ రీఫండ్ మిషన్లకు విశేష స్పందన రావడంతో తిరుమలలో ఈ మిషన్లను మరి కొన్నింటిని పరిశీలనాత్మకంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.తిరుమలలో టెట్రాపాక్ మరియు టిన్ లలో పానీయాలను స్వీకరించిన అనంతరం భక్తులు ఎక్కడంటే అక్కడ పడేయకుండా ఈ డిపాజిట్ రీఫండ్ మెషిన్ల లో వేస్తే తిరుమలలో పరిశుభ్రత మరింత మెరుగు పడేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ విషయం పై తిరుమలలోని వ్యాపారులు, టెట్రా ప్యాక్ డీలర్లు కూడా తోటి వారిలో అవగాహన కల్పించాలని కోరారు.స్వచ్ఛ తిరుమలలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడంలో భాగంగా ఒక ఉద్యమంలా రెక్లైమ్ రీసైకిల్ మెషిన్లపై భక్తులకు విస్తృతంగా అవగాహన కల్పించి తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాల్లో మరిన్ని మెషిన్ల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు ఈవో ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎఫ్ఓ ఫణి కుమార్ నాయుడు, డిప్యూటీ ఈవోలు సోమన్నారాయణ, వేంకటేశ్వర్లు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మధు సూదన్, డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, రెక్లైమ్ రీసైకిల్ సంస్థ ప్రతినిధులు కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# చెప్పేవి శ్రీరంగనీతులు..చేసేవి దొంగ పనులు అన్నట్లుంది కూటమి ప్రభుత్వం తీరు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలకు పొంతనే లేదు. షర్మిల



విజయవాడ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలకు పొంతనే లేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. రూ.15651కోట్ల మేర ఛార్జీల వడ్డనకు నియంత్రణ మండలి సర్వం సిద్ధం చేస్తుంటే, – బిల్లుల పెంపుపై ప్రజాభిప్రాయానికి ప్రకటన కూడా ఇచ్చేస్తే, ఇంకా చార్జీలు భారం పడదని చెప్పే చంద్రబాబు మాటలు పాత చింతకాయ పచ్చడితో సమానమని అన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ఇప్పటికీ అనడం తీవ్ర హాస్యాస్పదం.అధికారం చేపట్టిన ఏడాదిన్నరలోనే జనాలకు సర్దుబాటు పేరుతో గుండెపోటు తెప్పించారు. రూ.15 వేల కోట్ల మేర ట్రూ అప్ బిల్లులతో జనాల జేబులకు చిల్లులు పెట్టారు. ఇప్పుడు మరో రూ.15 వేల కోట్లకు టైం ఆఫ్ ది డే పేరుతో దోచేందుకు కసరత్తు చేస్తున్నారు. నమ్మి ఓటేసిన పాపానికి రాష్ట్ర ప్రజలకు ఏడాదికో హైటెన్షన్ షాక్ పెడుతున్నారు. లోటు పేరుతో జనాలను బాదడం అత్యంత దారుణం. ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

నిజంగా కరెంట్ ఛార్జీలు పెంచొద్దని చిత్తశుద్ధి మీకుంటే, – ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై నిలబడే తత్వమే మీదైతే, ఏపీ ఈఆర్సి రూపొందించిన ప్రతిపాదనలపై తక్షణం స్పందించండి. రూ. 15 వేల కోట్ల భారాన్ని ప్రభుత్వం భరిస్తున్నట్లు అధికారిక ప్రకటన చేయండి. ఇప్పటి వరకు ప్రజలపై మోపిన మరో రూ.15 వేల కోట్ల సర్దుబాటు ఛార్జీలను సైతం రద్దు చేయండని అన్నారు.

# పిన్నెల్లి సోదరులకు 14 రోజుల రిమాండ్

గుంటూరు, డిసెంబర్ 11 జంట హత్యల కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి మాచర్ల కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారిద్దరూ గురువారం మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట లొంగిపోయారు. విచారణ అనంతరం న్యాయమూర్తి వారికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిందితులను నెల్లూరు జిల్లా జైలుకు తరలించనున్నారు.ఈ ఏడాది మే 24న మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో టీడీపీ నేతలు జవ్విశెట్టి వెంకటేశ్వరరావు, జవ్విశెట్టి కోటేశ్వరరావు హత్యకు గురయ్యారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో పోలీసులు పిన్నెల్లి సోదరులను ఏ6, ఏ7 నిందితులుగా చేర్చారు.అరెస్టు నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి సోదరులు తొలుత హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించగా పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా వారికి చుక్కెదురైంది. వారి పిటిషన్ను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం, రెండు వారాల్లోగా సంబంధిత కోర్టులో లొంగిపోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ గడువు ముగుస్తుండటంతో వారు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు.

# అరుణాచల్ లో ఘోర ప్రమాదం

హైదరాబాద్, డిసెంబర్ 11అరుణాచల్ ప్రదేశ్లోని ఇండో-చైనా సరిహద్దుకు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 21 మంది కార్మికులతో వెళుతున్న ఓ ట్రక్కు అదుపుతప్పి లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 17 మంది కార్మికులు మరణించి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. అంజావ్ జిల్లాలోని హయులియాంగ్-చగ్లాగం రహదారిపై ఈ ప్రమాదం జరిగింది.

వివరాల్లోకి వెళితే... ఈ ప్రమాదం మూడు రోజుల తర్వాత ఈరోజు వెలుగులోకి వచ్చింది. ట్రక్కుతో పాటు లోయలో పడిపోయిన వారిలో ప్రాణాలతో బయటపడిన ఓ కార్మికుడు, తీవ్ర గాయాలతో సమీపంలోని పట్టణానికి చేరుకున్నాడు. అక్కడ అధికారులకు సమాచారం అందించడంతో ఈ విషాద ఘటన గురించి బాహ్య ప్రపంచానికి తెలిసింది.ఈ విషయాన్ని అంజావ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ మిల్లో కోజిన్ ధృవీకరించారు. ప్రమాదం జరిగిన ప్రదేశం అంతర్జాతీయ సరిహద్దుకు 45 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి 10,000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో ఉందని ఆయన తెలిపారు. సమాచారం అందిన వెంటనే అధికారులు సహాయక చర్యలపై దృష్టి సారించారు.

## భవానీ దీక్షా విరమణ బందోబస్త్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలిస్తున్న నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు

ఈ రోజు నుండి ప్రారంభమైన భవాని దీక్షల విరమణ కార్యక్రమ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో ఈ రోజు నగర పోలీస్ కమిషనర్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి భవానీ దీక్షా విరమణ బందోబస్త్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మోడల్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుండి సి.సి.కెమెరాల ద్వారా స్నాన ఘాట్ లను, క్యూలైన్స్, పార్కింగ్ ప్రదేశాలను, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి బందోబస్త్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.అదే విధంగా డ్రో న్ కెమెరాల ద్వారా గిరిప్రదక్షణ ఏరియాలను పర్యవేక్షించడం జరిగింది. అనంతరం హోమగుండాలను, విరుముడి స్టాల్స్ మరియు ప్రసాదం కౌంటర్లను స్వయంగా పరిశీలిస్తూ అధికారులను మరియు సిబ్బందిని తగు సూచనలిస్తూ అప్రమత్తం చేయడం జరిగింది.

## ప్రమాదవశాతు వ్యక్తి మృతి.

హోళగుంద, ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాలోకెళ్తే స్థానిక బస్టాండ్ పక్కన బీసీ కాలనికి వెళ్లే మచ్చవలి కిరణ షాపు ముందు కొరిచేవంక బ్రిడ్జి చిన్నగా ఉండడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న రోడ్డె సిద్ధప్ప(40) అదుపుతప్పి ద్విచక్ర వాహనంతో వంకలో పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి భార్య,ఒక కుమార్తె,ఇద్దరు కుమారులు ఉన్నారు. రొడ్డే సిద్ధప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. మృతి చెందిన రోడ్డె సిద్ధప్ప అమాలి పని చేసేవాడు .రాష్ట్ర ప్రభుత్వం మృతుడి కుటుంబాని ఆదుకోవాలని కోరారు.

## మాచర్ల కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులు.

పల్నాడు మాచర్ల కోర్టులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి లొంగిపయారు. గుండ్లపాడు జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులు నిందితులుగా వున్నారు. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ రద్దు చేయడంతో పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయారు.

## కాగ్నిజెంట్ శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన గంటా

విశాఖపట్నం కాపులుప్పాడలో కాగ్నిజెంట్ శంకుస్థాపన ఏర్పాట్లను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ పరిశీలించారు. గంటా మాట్లాడుతూ కాగ్నిజెంట్.. టెక్ తమ్మిన.. సత్వా.. ఫ్లూయంట్ గ్రిడ్.. సహా ఏడు కంపెనీలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఐటీలో కోట్ల రూపాయల పెట్టుబడులతో విశాఖ ముఖ చిత్రం మారబోతోంది. గూగుల్.. రిలయన్స్.. బ్రూక్ ఫీల్డ్.. డేటా సెంటర్లతో డేటా హబ్ గా విశాఖమారనుంది. రేపు జరగబోయే విశాఖ ఎకనామిక్ రీజియన్ సమావేశంలో విజన్ డాక్యుమెంట్ పై సీఎం దిశా నిర్దేశం చేస్తారని అన్నారు.

## కోతుల గ్యాంగ్ వార్

మేడ్చల్ పోచారం సర్కిల్ పరిధిలోని ప్రతాపసింగారంలో కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయి. గ్రూపులుగా ఏర్పడి గ్యాంగ్ వార్ కు దిగుతున్నాయి. ఇవాళ ఉదయం సింగారం ప్రధాన కూడలిలో సుమారు 60 కోతులు 2 గ్రూపులుగా విడిపోయి పరస్పరం భీకర సమరానికి కాలుదువ్వాయి. స్థానికులు వాటిని చెదరగొట్టడంతో శాంతించాయి. కోతుల బెడద నుంచి విముక్తి కల్పించాలని జీహెచ్ఎంసి అధికారులను నివాసితులు డిమాండ్ చేసినా, పెడచెవిన పెడుతున్నారని ఫైరవుతున్నారు.

## వార్డు మెంబర్ అభ్యర్థికి గాయాలు

జగిత్యాల ఇబ్రహీంపట్నం మండలకేంద్రంలో 5 వ వార్డు మెంబర్ అభ్యర్థి విజయలక్ష్మికి గాయాలయ్యాయి. పోలీస్ వాహనం డోర్ అకస్మాత్తుగా తెరవడంతో వెనుక వస్తున్న విజయలక్ష్మి ద్విచక్రవాహనంపై నుంచి పడిపోవడంతో చేయి విరిగింది.

## ముషీరాబాద్ లో జాబ్ మేళా

హైదరాబాద్ .ముషీరాబాద్ నియోజకవర్గం లో తొలిసారిగా తలారి దినకరన్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా?2025 నిర్వహించబోతున్నారు. హరిటేజ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో జరగనున్న ఈ ఉద్యోగ మేళాలో 150కి పైగా కంపెనీలు పాల్గొననున్నట్లు వెల్లడించారు.ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 5,000 మందికి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు దినకరన్ రెడ్డి తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒకరు నిరుద్యోగిగా ఉన్న నేపథ్యంలో, ఆ కుటుంబాలకు అండగా నిలబడాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.ఉద్యోగావకాశాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఈ జాబ్ మేళా ఉపయోగపడనుందని తెలియజేశారు

# నరేగా నుంచి 16 లక్షల పేర్లు తొలగింపు 118 లక్షలపేర్లు చేరిక

న్యూఢిల్లీ డిసెంబర్ 11 లోక్సభలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖనునరేగా జాబ్ కార్డుల నుంచి ఎంత మంది కార్మికుల పేర్లను తొలగించారు అని ప్రశ్నించారు. ఇది వఐజఅ కారణంగా జరిగిందా? దీనికి సంబంధించి అక్టోబర్ 14 నుంచి నవంబర్ 14 మధ్య సమాచారం కోరారు. దీనికి సమాధానంగా, లోక్సభలో గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ మాట్లాడుతూ, అక్టోబర్ 10 నుంచి నవంబర్ 14, 2025 మధ్య 16.31 లక్షల మంది కార్మికుల పేర్లను నరేగా జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించారు.

నరేగా జాబ్ కార్డులను తొలగించడం అనేది ఒక సాధారణ ప్రక్రియ, దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్వహిస్తుంది.మంత్రి వ-ఐజఅ గురించి కూడా సమాచారం ఇచ్చారు, తొలగించిన పేర్లకు వఐజఅ అమలు చేయడం ప్రధాన కారణం కాదని తెలిపారు. మంత్రి ప్రకారం, జాబ్ కార్డులను ప్రధానంగా నకిలీ లేదా నకిలీవిగా గుర్తించినప్పుడు, కుటుంబం గ్రామాన్ని విడిచిపెట్టి శాశ్వతంగా వేరే చోట స్థిరపడినప్పుడు, గ్రామ పంచాయతీ పట్టణ ప్రాంతంగా ప్రకటించినప్పుడు లేదా జాబ్ కార్డు హోల్డర్ మరణించినప్పుడు తొలగిస్తారు. అర్హత కలిగిన కార్మికుడి జాబ్ కార్డు తొలగించకుండా చూసుకోవడానికి రాష్ట్రాలకు కఠినమైన మార్గదర్శకాలు కూడా జారీ చేశామని ఆయన అన్నారు.

నరేగా లో హాజరును నమోదు చేయడానికి యాప్ ఇప్పటికే తప్పనిసరి చేశారు. కార్మికుల రెండు టైమ్-స్టాంపులు, జియో-ట్యాగ్ చేసిన ఫోటోలు ప్రతిరోజూ అప్లోడ్ చేస్తున్నారు. వేతన చెల్లింపులో ఆలస్యం కాకుండా ఉండటానికి ఆధార్ పేమెంట్ బ్రిడ్జ్ సిస్టమ్ అమలు చేశారు.

ఈ సాంకేతిక ఏర్పాట్ల కారణంగా ఎవరి జాబ్ కార్డు తొలగించలేదని ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఆర్థిక సంవత్సరం 2025-26లో డిసెంబర్ 5 నాటికి మొత్తం 54.02 లక్షల జాబ్ కార్డులు తొలగించారు, అయితే 118.57 లక్షల మంది కొత్త కార్మికులు ఈ పథకంలో చేరారు. అంటే, పథకంలో కొత్త నమోదులు తొలగించిన పేర్ల కంటే చాలా ఎక్కువ.

# వివేకా కుసు రీ ఇన్వెస్టిగేషన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 11 వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు సంచలన మలుపు తిరిగింది. తదుపరి దర్యాప్తు కొనసాగించాలని సీబీఐ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. తన తండ్రి హత్య కేసు దర్యాప్తు ఇంకా ముగియలేదని..కాల్ రికార్డుల ఆధారంగా మరింత దర్యాప్తు చేసి సూత్రధారులను పట్టుకోవాలని సునీత దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సీబీఐ కోర్టు ఈ మేరకు నిర్ణయం ప్రకటించింది. దీంతో సీబీఐ తదుపరి విచారణ కొనసాగించనుంది. గతంలో వివేకా హత్య గురించి జగన్మోహన్ రెడ్డికి తెల్లవారుజామునే తెలిసిందని మాజీ సీఎం కల్లాం అజేయరెడ్డి సీబీఐకి స్టేట్ మెంట్ ఇచ్చారు. ఆ విషయం దుమారం రేగింది. ఎవరికీ తెలియక ముందే జగన్ కు ఎలా తెలిసిందని ప్రశ్నలు వచ్చాయి. అయితే అప్పటికే సీబీఐ దర్యాప్తు ముగిసింది. తదుపరి దర్యాప్తు జరగలేదు. ఇప్పుడే దర్యాప్తు జరగడానికి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. వైఎస్ వివేకా హత్య కేసు ప్రస్తుతానికి ఎక్కడిదక్కడే ఉంది. సుప్రీంకోర్టు గతంలో దర్యాప్తు పూర్తి చేసేందుకు గడువు పెట్టింది. ఆ మేరకు సీబీఐ దర్యాప్తు పూర్తి చేసి వివరాలను సుప్రీంకోర్టుకు సీల్డ్ కవర్లో సమర్పించింది. అదే సమయంలో వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి, గంగిరెడ్డిల బెయిల్ రద్దు చేయాలంటూ సునీత దాఖలు చేసిన పిటిషన్లు దాఖలు చేశారు. అన్ని పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు.. తదుపరి దర్యాప్తు అవసరమో లేదో...దిగువకోర్టు తేలుస్తుందని..కేసును సీబీఐ కోర్టుకు పంపించారు. విచారణ తరవాత తదుపరి దర్యాప్తు అవసరం అని కోర్టు తేల్చింది. వివేకా హత్య కేసు దర్యాప్తునకు వైసీపీ ప్రభుత్వం ఏ మాత్రం సహకరించలేదు. దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారుల మీదనే కేసులు నమోదు చేశారు. అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ కర్నూలు పోలీసులు సహకరించకపోవడంతో అరెస్టు చేయలేకపోయారు. ప్రభుత్వంలోని పెద్దలు సీబీఐ అధికారులపై తీవ్ర ఆరోపణలు చేశారు. చివరికి సునీత విచారణను తెలంగాణ హైకోర్టుకు మార్చాలని సుప్రీంకోర్టుకు వెళ్లి విజయం సాధించారు. కొత్తగా దర్యాప్తు చేసే విషయంలో సీబీఐకి ఎలాంటి సహకారం కావాలన్నా పూర్తి స్థాయిలో ఏపీ ప్రభుత్వం సహకరిస్తుంది. అందులో సందేహం లేదని అనుకోవచ్చు. వైఎస్ వివేకా హత్య కేసులో రాజకీయ కోణాలు ఉన్నాయని సీబీఐ చెబుతోంది. అందుకే ఈ కేసును వీలైనంత వేగంగా కొలిక్కి తీసుకు వచ్చి ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం పెంచాలన్న అభిప్రాయాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ దిశగా త్వరలో సీబీఐ మరోసారి విచారణ జరపడం.. ఈ సారి ఆటంకాలు లేకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేసి .. నిందితుల్ని జై?కు పంపడం ఖాయమని భావిస్తున్నారు. ఈ విషయంలో వచ్చే రెండు, మూడు నెలల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని అంచనా వేస్తున్నారు. వైఎస్ సునీత కూడా అదే నమ్మకంతో ఉన్నారు.

## మెస్సీ టూర్ కు ప్రభుత్వానికి సంబంధం లేదు

హైదరాబాద్, డిసెంబర్ 11 ప్రపంచ ఫుట్బాల్ స్టార్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమని, దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్న సందర్భంగా ఆయన పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. మెస్సీ పర్యటనను ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహిస్తోందని, ప్రభుత్వం కేవలం అవసరమైన సహకారం మాత్రమే అందిస్తోందని ఆయన తెలిపారు.అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు నగరానికి వస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి తాను కూడా ఒక అతిథిగా మాత్రమే హాజరవుతున్నానని చెప్పారు.

# అమీనాపూర్ లో పరువు హత్య

మెదక్, డిసెంబర్ 11 తెలంగాణలో ప్రేమించినందుకు ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కుమార్తెను ప్రేమించాడని ఇంజినీరింగ్ విద్యార్థి శ్రవణ్ సాయి అలియాస్ శివను ఆమె తల్లిదండ్రులు బ్యాట్లు, కత్తులతో కొట్టి చంపారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం, సృజన్ లక్ష్మీ నగర్‌లో డిసెంబర్ 8 రాత్రి ఈ హత్య జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి, తల్లిదండ్రులతో పాటు బంధువులను అరెస్ట్ చేశారు. శ్రవణ సాయి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం చేసి, కుటుంబానికి అందజేశారు. శ్రీజ, శ్రవణ సాయి ఇద్దరూ అమీన్‌పూర్‌లోని ఒకే స్కూల్‌లో 10వ తరగతి చదువారు. స్నేహం ప్రేమగా మారి, ఇంటర్, డిగ్రీలో కూడా కొనసాగింది. ప్రస్తుతం శ్రీజ డిగ్రీ చివరి సంవత్సరం చదువుతోంది. శ్రవణ సాయి హైదరాబాద్‌లోని ప్రైవేట్ కాలేజీలో ఇంజినీరింగ్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. ఇద్దరూ ఒకే కాలనీలోనే ఉండటంతో ప్రేమ వ్యవహారం అందరికీ తెలిసిపోయింది.శ్రీజ తల్లిదండ్రులు ఈ ప్రేమకు వ్యతిరేకంగా ఉండేవారు. శ్రీజ శ్రవణ సాయిని పెళ్లి చేసుకోవాలంటూ ఒత్తిడి చేస్తోందని తెలుస్తోంది. డిసెంబర్ 8 రాత్రి, పెళ్లి విషయంపై మాట్లాడుదామని" శ్రీజ తల్లిదండ్రులు సాయిని తమ ఇంటికి పిలిచారు. సాయిని ఇంట్లోకి వెళ్లిన వెంటనే బ్యాట్లు, కత్తులతో దారుణంగా కొట్టారు. తీవ్ర గాయాలతో పడిపోయిన సాయిని, ఆస్పత్రికి తీసుకెళ్లి చేర్పించి, బంధువులు పారిపోయారు.అమీన్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో తీవ్ర గాయాలకు చికిత్స పొందుతూ డిసెంబర్ 9 ఉదయం శ్రవణ్ సాయి మరణించాడు. మెడలో, తలపై గాయాలు, అధిక రక్తస్రావం కారణంగా మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎఖఅ సెక్షన్లు 302 (హత్య), 506 (బెదిరింపు) కేసు దాఖలు చేశారు. శ్రీజ తల్లి , తండ్రి , చెల్లెలు, చెల్లెలు భర్త మొత్తం ఐదుగుర్ని అరెస్ట్ చేశారు. హత్యా ఆయుధాలు, రక్తం మరకలు ఉన్నదుస్తులు స్వాధీనం చేసుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్, సాయి మొబైల్ చాట్స్‌ను ఆధారంగా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఇది పరువు హత్యేనని... నిందితులు కుల వ్యత్యాసాన్ని సహించలేక ఈ హత్య చేశారని పోలీసులుచెబుతున్నారు.

# యునెస్కో జాబితాలో దీవాళి

హైదరాబాద్, డిసెంబర్ 11 దీపావళికి యునెస్కో జాబితాలో చోటు దక్కింది. యునెస్కో ఇంటర్‌గవర్నమెంటల్ కమిటీ సమావేశంలో దీపావళికి చోటు దక్కింది. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్, అనేక ప్రభుత్వ భవనాలను దీపాలతో, లైటింగ్‌తో అలంకరిస్తున్నారు. ప్రభుత్వం దీనిని జాతీయ విజయంగా పరిగణిస్తూ దేశవ్యాప్తంగా లైటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఢిల్లీ, కేంద్ర ప్రభుత్వం ప్రకారం, ఎర్రకోట ఈ వేడుకకు ప్రధాన కేంద్రంగా ఉంటుంది, ఇక్కడ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. కాబట్టి, దీపావళిని యునెస్కో సాంస్కృతిక వారసత్వంగా గుర్తించడానికి ముందు ఏయే భారతీయ పండుగలకు ఈ గౌరవం దక్కిందో తెలుసుకుందాం.

భారతదేశంలోని ఏయే పండుగలు, సంప్రదాయాలకు ఈ హోదా లభించింది

దీపావళికి ముందు, భారతదేశంలోని మొత్తం 15 సాంస్కృతిక సంప్రదాయాలు యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఈ సంప్రదాయాలు భారతదేశ వైవిధ్యం, జానపద కళలు, ఆధ్యాత్మిక వారసత్వాన్ని సూచిస్తాయి.

కుటియాట్టం, కేరళ-2008- కుటియాట్టం భారతదేశంలో పురాతనమైన జీవన సంస్కృత రంగస్థలం. దీనిని 2008లో యునెస్కో అదృశ్య సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చారు.

వేద మంత్రోచ్చారణ, 2008- వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న వేద మంత్రాల మౌఖిక సంప్రదాయాన్ని కూడా 2008లో యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చారు.

రామలీల, 2008-భగవాన్ రాముని కథను దేశవ్యాప్తంగా దీపావళికి ముందు ప్రదర్శిస్తారు, దీనిని కూడా 2008లో యునెస్కో తన సాంస్కృతిక జాబితాలో చేర్చింది.

రామమన్, 2009- ఉత్తరాఖండ్- రామమన్ ఉత్తరాఖండ్‌లోని గర్వాల్ కమ్యూనిటీ స్థానిక మతపరమైన సాంస్కృతిక కార్యక్రమం, ఇది సలూర్ దుంగ్రా గ్రామంలో జరుపుకుంటారు. దీనిని కూడా 2009లో యునెస్కో జాబితాలో చేర్చారు.ఛౌ నృత్యం, 2010-పశ్చిమ బెంగాల్-జార్ఖండ్, ఒడిశాకు చెందిన మూడు వేర్వేరు శైలులతో కూడిన నృత్యాన్ని కూడా యునెస్కో జాబితాలో చేర్చారు.

కాల్‌బెలియా నృత్యం, 2010-రాజస్థాన్-రాజస్థాన్ సపేరా సమాజానికి చెందిన ప్రసిద్ధ జానపద నృత్యం కాల్‌బెలియాను కూడా యునెస్కో తన జాబితాలో చేర్చింది. ఈ నృత్యం దాని లయ, వేగవంతమైన కదలికలకు ప్రసిద్ధి చెందింది.

ముడియెట్టు, 2010-కేరళ- కేరళ ముడియెట్టు మతపరమైన నాటక సంప్రదాయం, దీనిని యునెస్కో తన జాబితాలో చేర్చింది.

లడఖ్ బౌద్ధ జపం, 2012- టిబెటన్ బౌద్ధ సంప్రదాయానికి చెందిన లడఖ్ బౌద్ధులను కూడా యునెస్కో తన జాబితాలో చేర్చింది. ఇది సాధువులు పఠించే పవిత్ర గ్రంథం.

మణిపూర్ సంకీర్తన, 2013- శ్రీ కృష్ణ భక్తి ఆధారంగా మణిపూర్‌కు చెందిన సంకీర్తనను కూడా 2013లో యునెస్కో జాబితాలో చేర్చారు.

తామ్ర పనివారి లోహపు పనితనం, 2014- పంజాబ్- జండియాలా గురులో తయారు చేసే సాంప్రదాయ ఇత్తడి, రాగి కళను కూడా యునెస్కో తన జాబితాలో చేర్చింది.

నౌరోజ్, 2016- పార్సీ సమాజం నూతన సంవత్సరం అంటే నౌరోజ్‌ను కూడా యునెస్కో 2016లో తన జాబితాలో చేర్చింది.

యోగా, 2016- శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సమతుల్యతతో కూడిన యోగాను కూడా 2016లో యునెస్కో తన జాబితాలో చేర్చింది.

కుంభమేళా, 2017- భారతదేశంలోని నాలుగు నగరాల్లో నిర్వహించే ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమావేశం. దీనిని కూడా 2017లో యునెస్కో తన జాబితాలో చేర్చింది.

కోల్‌కతా దుర్గా పూజ, 2021- కోల్‌కతాలో జరిగే దుర్గా పూజ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. 2012లో కోల్‌కతా దుర్గా పూజను యునెస్కో తన జాబితాలో చేర్చింది.

గుజరాత్ గర్బా, 2023- నవరాత్రుల సమయంలో ఆడే గుజరాత్ గర్బా ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్ర వేస్తుంది. 2023లో గుజరాత్‌లో జరిగే గర్బాను కూడా యునెస్కో తన జాబితాలో చేర్చింది.

సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడం వల్ల కలిగే ప్రయోజనాలు

యునెస్కో జాబితాలో చేర్చడం ఏదైనా సంప్రదాయానికి గొప్ప గౌరవంగా పరిగణిస్తారు. దీనికి అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. యునెస్కో జాబితాలో చేర్చడం వల్ల పండుగ లేదా సంప్రదాయానికి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. దీనితో పాటు, యునెస్కో ఈ సంప్రదాయాలను భద్రపరచడానికి, డాక్యుమెంట్ చేయడానికి, భవిష్యత్ తరాలకు అందించడానికి సహాయపడుతుంది. ఇది దేశంలో పర్యాటకుల సంఖ్యను పెంచుతుంది, ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తుంది. స్థానిక కళాకారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. దీనితో పాటు, అవసరమైనప్పుడు యునెస్కో ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని కూడా అందిస్తుంది.

# గాడిన పడుతున్న ఇండిగో

తవారం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్న ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో నెమ్మదిగా సాధారణ స్థితికి చేరుకుంటోంది. కార్యకలాపాలను పునరుద్ధరిస్తున్నామని, ఈరోజు 1,950కి పైగా విమానాలను నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించింది. ఈ సర్వీసుల ద్వారా సుమారు 3 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చనున్నట్లు తెలిపింది.గత కొన్ని రోజులుగా కార్యకలాపాలు మెరుగుపడ్డాయని, ఈ నెల 9 నుంచి సేవలు స్థిరంగా కొనసాగుతున్నాయని కంపెనీ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. గత మూడు రోజులుగా విమానాల షెడ్యూల్ విశ్వసనీయంగా ఉందని, కేవలం వాతావరణం, సాంకేతిక కారణాల వల్లే కొన్ని సర్వీసులు రద్దయ్యాయని వివరించారు. సమయపాలనలో మళ్లీ మెరుగైన ప్రమాణాలను అందుకున్నామని పేర్కొన్నారు.ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు వేలాది విమానాలు రద్దు కావడం, ఆలస్యం అవడంతో దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ అంతరాయాల వల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఇండిగో ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా క్షమాపణ చెప్పారు. ఈ వైఫల్యానికి గల మూల కారణాలను గుర్తించేందుకు బయటి సాంకేతిక నిపుణులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఇదిలా ఉంటే... ఇండిగో కార్యకలాపాలను నిశితంగా పరిశీలించేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) 8 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందంలోని ఇద్దరు అధికారులు ఇండిగో కార్పొరేట్ కార్యాలయంలో ఉండి రోజువారీ ప్రక్రియలను పర్యవేక్షిస్తారు.

# రొమ్ము క్యాన్సర్ పై అవగాహనకు ఫిబ్రవరిలో పింకథాన్

హైదరాబాద్ రొమ్ము క్యాన్సర్ ను అలస్యంగా గుర్తించడం ద్వారా మహిళలు ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో రొమ్ము క్యాన్సర్పై అవగాహన కల్పించేందుకు హెల్త్ కేర్ సంస్థ జైడస్ భాగస్వామ్యంతో ఫిబ్రవరి 14, 15 తేదీల్లో హైదరాబాద్ లోని పీపుల్స్ ప్లాజా నుంచి పింకథాన్ రన్ కొనసాగ నుంది. మూడు కిలోమీటర్ల నుంచి 100 కిలోమీటర్ల వరకు వివిధ దశల్లో ఈ రన్ ను నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ హోటల్లో పింకథాన్ వ్యవస్థాపకుడు, నటుడు మిలింద్ సోమన్, సర్జి కల్ అంకాలజిస్టు డా. మోహనవంశీ వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో వివిధ రంగాల మహిళలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్


వేములవాడ అర్బన్/ రూరల్, డిసెంబర్ - 11 గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న పలు పోలింగ్ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం సందర్శించారు. వేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక, అనుపురం, ఆరెపల్లి, వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల, నూకలమర్రి, చెక్కపల్లి, ఎదురుగట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి, అధికారులతో మాట్లాడారు.ఆయా పోలింగ్ కేంద్రాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం. జిల్లా ఎస్పీ.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

## గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం ఉదయం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసామని, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ మందిని ఉండకుండా చర్యలు తీసుకున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు.

సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) అమలులో ఉందని మొదటి విడత ఎన్నికల ఫలితాలు ప్రకటించినప్పటికీ, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎంసిసి అమల్లో ఉన్నందున ఆంక్షలు తప్పనిసరిగా పాటించాలని, నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్

# ప్రభాకరరావును సరెండర్ కావాలని సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11 తెలంగాణ పోన్ ట్యాపింగ్ కేసులో మొదటి నిందితుడుగా ఉన్నా మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు? సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. ఆయన శుక్రవారం జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్ లో సరెండర్ కావాలని ఆదేశించింది. కస్టోడియల్ విచారణ అవసరం అని తెలంగాణ పోలీసులు కోరారు. పధ్నాలుగు రోజుల పాటు విచారణకు కావాలని అడిగారు. గతంలో విచారణకు వచ్చినా.. సహకరించలేదని చెప్పారు. దాంతో సుప్రీంకోర్టు శుక్రవారం సరెండర్ కావాలని ప్రభాకర్ రావును ఆదేశించింది. ఆయనను ఫిజికల్ గా టార్చర్ చేయవద్దని ఆదేశించింది. మాజీ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్‌గా ఉన్న ప్రభాకర్ రావు, మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మేలు చేకూర్చేందుకు రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారని పోలీసులు చెబుతున్నారు స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ ను ప్రభాకర్ రావు, ూఎఃలో రాజకీయ నిఘా కోసమే ఏర్పాటు చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ టీమ్‌ను సస్పెండెడ్ ఆూఖ ప్రణీత్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, 56 మంది సిబ్బందితో రాజకీయ వ్యతిరేకులను టార్గెట్ చేశారు. ఈ టీమ్‌ను ప్రభాకర్ రావు నేరుగా పర్యవేక్షణ చేశారని పోలీసులు చెబుతున్నారు. టెలిగ్రాఫ్ యాక్ట్ ప్రకారం ఎఉఖ ర్యాంక్ అధికారి మాత్రమే ట్యాపింగ్ ఆర్డర్లు జారీ చేయగలడు. కానీ, ప్రభాకర్ రావు అనీూ (చీఫ్ ఆఫ్ ఆపరేషన్స్) పదవిలో ఎఉఖ సమాన అధికారాలను ఉపయోగించి, వివిధ మార్గాల నుంచి పౌరుల ఫోన్‌లను ట్యాప్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లుగా గుర్తించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవారిని టార్గెట్ చేసి, వారి సంభాషణలు, ప్రొఫైల్స్, డబ్బు బదిలీలు మొదలైనవి ట్రాక్ చేశారు. అరెస్ట్ అయిన అధికారుల ప్రణీత్ రావు, భుజంగ రావు, తిరుపతి అన్నా కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌ల ప్రకారం, ఈ ఆపరేషన్‌లు ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు జరిగాయి. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభాకర్ రావు ూఖ సిబ్బందికి రాజకీయ ప్రొఫైల్స్, హార్డ్ డిస్కులు, ఎలక్ట్రానిక్ డేటాను నాశనం చేయమని ఆదేశించాడు. తన ఇంట్లో కూడా అన్ని సాక్ష్యాలను క్లీన్ చేసి అమెరికాకు వెళ్లారు. కేసు నమోదు అయిన తర్వాత ఆయన ఇండియాకు రాలేదు. పరారీలో ఉన్న నేరస్తుడిగా ప్రకటించాడనికి ఏర్పాట్లు పూర్తయిన తర్వాత సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి అరెస్టు కాకుండా .. విచారణకు హాజరయ్యేలా అంగీకరించిన తర్వాతనే వచ్చారు అప్పటికే ఆయన పాస్ పోర్టును రద్దు చేశారు. కొత్త పాస్ పోర్టును మంజూరు చేయించుకుని వచ్చారు. ప్రభాకర్ రావు 2025 జూన్‌లో అమెరికా నుంచి తిరిగి వచ్చినప్పటికీ, తిఅశ్రీనీబీట అకౌంట్ల పాస్‌వర్డులు ఇవ్వడం, పూర్తి సహకారం చేయడం వంటి విషయాల్లో ఇంకా పూర్తిగా సహకరించడం లేదని పోలీసులు సుప్రీం కోర్టులో తెలిపారు. గతంలో పాస్ వర్డ్లు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించంది. ఆయన సహకరించకపోవడంతో.. సరెండర్ కావాలని ఆదేశాలు జారీ చేసింది.

# రాహుల్, సోనియాలను కలిసిన రేవంత్

న్యూఢిల్లీ, డిసెంబర్ 11ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో సమావేశమయ్యారు. ఈ ఉదయం పార్టీ ఎంపీలతో కలిసి ఆయన అధిష్ఠానంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలోని తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు వంటి కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం.రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను, ప్రభుత్వ పాలన తీరును రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలకు వివరించారు. ముఖ్యంగా, ఇటీవల హైదరాబాద్ వేదికగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ఘన విజయం సాధించిన విషయాన్ని సోనియా గాంధీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తరలివచ్చాయని ఆయన తెలిపారు. కేవలం రెండు రోజుల్లోనే వివిధ రంగాల్లో కలిపి రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగామని రేవంత్ రెడ్డి అధిష్ఠానానికి వివరించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర అభివృద్ధికి ఈ పెట్టుబడులు ఎలా దోహదపడతాయో ఆయన వివరించినట్లు తెలుస్తోంది.

# ఏపీలో వైద్య విద్యా రంగాన్ని కాపాడాలి

## పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి డిమాండ్

న్యూఢిల్లీ/తిరుపతి: ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యా రంగంలో నెలకొన్న ప్రస్తుత సంక్షోభంపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటు సమావేశాలలో బాగంగా మంగళవారం అత్యంత ముఖ్యమైన ప్రజా సమస్యలు ప్రస్తావించే అధికరణ 377 కింద రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశాన్ని ప్రస్తావించారు. ప్రజల ధనంతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యను విస్తరించాలనే సదుద్దేశంతో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మంజూరు చేయడం జరిగింది. వీటిలో ఇప్పటికే 7 కాలేజీల నిర్మాణాలు పూర్తయ్యాయని, మరికొన్ని చివరి దశలో ఉన్నాయని ఎంపీ గుర్తు చేశారు.అయితే, నిర్మాణాలు పూర్తయి సిద్ధంగా ఉన్న కాలేజీలకు కూడా అనుమతులు ఇవ్వడంలో జరుగుతున్న అనవసర జాప్యం అత్యంత దురదృష్టకరమని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జాప్యం కారణంగా, ఈ విద్యాసంవత్సరంలో సుమారు 1000కి పైగా ఎంబీబీఎస్ సీట్లను కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతోమంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుండటంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారని డాక్టర్ గురుమూర్తి తెలిపారు. ప్రైవేట్ యాజమాన్యాలు కేవలం లాభాపేక్షతో పనిచేస్తాయని, అదే జరిగితే పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా వెనుకబడిన జిల్లాల్లో ప్రజలకు వైద్య సేవలు దూరమవుతాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో, కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు. సిద్ధంగా ఉన్న ప్రభుత్వ కాలేజీలకు వెంటనే అనుమతులు మంజూరు చేసి, ఏపీలో ప్రభుత్వ వైద్య విద్యా రంగాన్ని రక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మల్లికార్జునగిరి సర్పంచ్ అభ్యర్థి పట్నం భాగ్యమ్మ అశోక్ గెలుపు



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 11 (ప్రజాబలం) మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా మల్లికార్జునగిరి గ్రామంలో పట్నం భాగ్యమ్మ అశోక్ కాంగ్రెస్ అభ్యర్థిగా బలపరిచిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ పెద్దలకి హృదయపూర్వక ధన్యవాదాలు మల్లికార్జున గిరి గ్రామంలో అన్ని వర్గాల వారు మమేకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం భాగ్యమ్మ అశోకుని , కత్తెర గుర్తుకు ఓటేసి,భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు గ్రామానికి అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు తెచ్చే బాధ్యత మాది గ్రామ ప్రజలందరూ మమేకమై ఏకతాటిగా కాంగ్రెస్ అభ్యర్థి పట్నం భాగ్యమ్మ అశోకుని కత్తెర గుర్తుకు ఓటు వేసి బా రి మెజార్టీతో గెలిపించాలని గెలిపించే బాధ్యత మీది గ్రామాభివృద్ధి చేసే బాధ్యత మాది అని పట్నం భాగ్యమ్మ అశోక్ తెలిపారు కాంగ్రెస్ అభ్యర్థులు పెద్దలు యువకులు మహిళ సోదరులు భారీ ఎత్తున ప్రచారం కార్యక్రమంలో పాల్గొని కత్తెర గుర్తుకు ఓటేయమని నినాదాలు చేస్తూ గ్రామా వీధి వీధిలో తిరిగి ప్రచారం జరుగుతుందని తెలిపారు

# తుమ్మలపల్లి కారు దే జోరు సర్పంచ్ అభ్యర్థి కర్నే రాజు ఉంగరం గెలుపు



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 11(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామం సర్పంచ్ అభ్యర్థి కర్నే రాజు మాట్లాడుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అనేక సంక్షేమ పథకాలుప్రభుత్వం నుండి వచ్చే అన్నిసంక్షేమ పథకాలు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దలు సీనియర్ నాయకులు మహిళా సోదరులు ప్రచారకార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు రాచిరెడ్డి, దొడ్ల రాజు, ప్రభు మల్లన్న రాచన్న సర్పంచ్ అభ్యర్థి కర్నే రాజు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలనిగెలిపించాలని తెలిపారు

## ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా సర్పంచ్ అభ్యర్థి ఏరుకొండ రమాదేవి శ్రీనివాస్ గౌడ్



ప్రజాబలం ప్రతినిధి హన్మకొండ జిల్లా డిసెంబర్11: హనుమకొండ జిల్లా పరకాల మండల పరిధిలోని నాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఏరుకొండ రమాదేవి శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలలో భాగంగా పరకాల మండలం నాగారం గ్రామం కు బీసీ మహిళకు రిజర్వుడు కావడంతో సర్పంచ్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో ఉన్నాని అన్నారు.గ్రామ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా,అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.గ్రామానికి అవసరమైన మంచి పనులు చేసేందుకు కృషి చేస్తానని,నిరంతరంగా అందుబాటులో ఉంటానని తెలిపారు.గ్రామంలో మంచి నీటి సమస్యతో పాటు అన్ని మౌళిక వసతులు కల్పిస్తానని పేర్కొన్నారు.తన భర్త అందించిన స్ఫూర్తితో ప్రస్తుతం సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేసే,తనను గ్రామ ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## టేకుమట్ల మండలంలో ఎన్నికల ప్రచారం చేసిన ఎమ్మెల్యే

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే ఎన్నుకోండి.. కాంగ్రెస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం..



జయశంకర్ భూపాలపల్లి.డిసెంబర్ 11, జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి ద్వారక పేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించి గడపగడపకు వెళ్తూ బ్యాలెట్ నమూనాను చూపిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ అభర్తించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంగ్రెస్ తోనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చునని దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకేదక్కుతుందన్నారు. మండలంలో వున్నా అన్నీ గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులనుఎదుర్కొంటూనే అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు, మానేరు నుండి ఇసుక పంపిణీ సులభతరం, లారీలో ఇసుక తరలింపు నిలిపివేసి భూగర్భజలాల పెంపుకు రైతులకు పరోక్ష సహాయం వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అని వారు అన్నారు.

# మణికొండ, నెక్నంపూర్ విలీనములపై అభ్యంతరాలు



Bharatha Rashtra Samithi
Manikonda Municipality, Gandipet Mandal, R.R.District

Date: 11-12-2025

TO
THE COMMISSIONER
GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
HYDERABAD

**Subject: Objections/Suggestions Regarding Delimitation of Wards After Merger of 27 Urban Local Bodies into GHMC – Arbitrary Division of Erstwhile Manikonda Municipality – Violation of Principles of Decentralisation – Request for Reconsideration**

Sir,

We submit the following objections and suggestions regarding the ongoing delimitation of GHMC wards after the merger of the urban local bodies, specifically relating to the **erstwhile Manikonda Municipality**, which has now been divided into **Ward No. 127 (Manikonda) and Ward No. 128 (Neknampur).** The present delimitation requires reconsideration on several substantive and procedural grounds, as detailed below.

**1. Delimitation Conducted Without Mandatory Public Consultation**


Delimitation of wards, being a quasi-legislative and quasi-administrative exercise, requires meaningful public participation. However, **no proper public consultation, stakeholder meeting, or publication of detailed justification** was carried out before finalising the ward boundaries.

This is contrary to the spirit of Rule of Law, the **Telangana Municipal Act**, and the **constitutional principles of participatory governance** under Articles 14 and 243-S.

Acknowledgement

I. Sitaram Dhulipala submitted objection/suggestion with serial number 11 at GHMC Circle office (name of circle) on date 11/12/2025

Signature of authorized representative from Circle





కార్పొరేషన్ విలీన ప్రక్రియను పౌరులకు / స్థానిక సంస్థలకు ముందుగానే తెలియ పరచాలని మరియు అభ్యంతరాలను దాఖలు చేయడానికి తగినంత న ేపా త ్ం క వె ై న స ్ వ ం య ా ని ్న అందించడం ద్వారా ప్రజాస్వామ్య పద్ధతి తెలియ చేయడం జరిగినది. వాస్తవానికి ప్రజారంజక పరిపాలన కొనసాగించడానికి గాను నియోజకవర్గ పునర్నిర్మాణం చేస్తే బాగుంటుందని వికేంద్రీకరణ వైపు మొగ్గు చూపుతున్నారని, కానీ ప్రస్తుత హైదరాబాద్ వార్డు అమరిక మాత్రం విభిన్న ప్రాంతాలను ఏకీకృతం చేస్తు అతి పెద్ద వార్డులను చేయడం ఎంతవరకు సబబని, ఇటువంటి కేంద్రీకరణ స్థానిక స్వపరిపాలనను బలహీన పరుస్తుందనీ, ఎన్నిక కాబోయే ప్రజా ప్రతినిధుల ప్రాప్యతను పరిమితం చేస్తుందనీ అధికారులను ప్రశ్నించడం జరిగినది. ఇట్టి విలీన



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 11 డిసెంబర్ 2025 2019 సంవత్సరం వరకు మణికొండ, పుప్పాలగూడ మరియు నెక్నంపూర్ గ్రామాలు పంచాయతీలుగా విరాజిల్లినవి. స్థానిక ప్రజల సానుకూలలతో మణికొండ మున్సిపల్ కౌన్సిల్‌గా విలీనం అయ్యాయి. తత్ పర్యంతం మొదటి మునిసిపాలిటీ పదవీకాలం 26 జనవరి 2024 న ముగిసి ప్రత్యేక అధికారి పాలనలో తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పేరిట ఔటర్ రింగ్ రోడ్ వరకు మాత్రమే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను విస్తరిస్తూనట్లు ప్రభుత్వం తెలియ పరచింది, కానీ అధికారులు మాత్రం 7 కార్పొరేషన్లు 20 కౌన్సిల్లను కలుపు కుంటూ ఔటర్ రింగ్ రోడ్ ఆవల వైపు యున్న పరిధిని విస్తరించడం సంబంధిత అధికారుల పక్షాన ఉన్న ప్రధానలోపమణి స్థానిక ప్రజలు వాపోయారు.

వాస్తవానికి నగర పరిమితుల సృష్టి, మార్పు, విస్తరణ లేదా తగ్గింపు ఏదైనా చేపట్టే ముందు చట్టబద్ధమైన విధానాన్ని అనుసరించాలి. అందుకు సంబంధించిన విషయమై ప్రభుత్వం 27 మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కొనసాగించాలి, కానీ అందుకు బిన్నంగా పౌరుల అభిప్రాయానికి ముందస్తు సంప్రదింపులు లేదా అవకాశం అందించ బడలేదు. పారదర్శకత అనేది ప్రజాస్వామ్య పాలనకు మూలస్తంభం అట్లాగే స్థానిక ప్రాతి నిధ్యాన్ని ప్రభావితం చేసే విషయాలలో చట్ట బద్ధతకు అవసరం, అందులో భాగంగా డీలిమిటేషన్ ప్రమాణాలు, అంటే సమీపత, కాంపాక్ట్‌నెస్, జనాభా సమానత్వం, పరిపాలనా సాధ్యా సాధ్యాలు వంటివి పాటించకుండా, ప్రస్తుత మ్యాప్‌ను అశాస్త్రీయంగా మరియు చట్టబద్ధ విరుద్ధంగా దుర్బలంగా మార్చడమైనది.

మణికొండ మునిసిపాలిటీ కౌన్సిల్ యొక్క మొదటి పర్యాయం గత ఐదు సంవత్సరాలలో గణనీయమైన వృద్ధిని సాధించింది, ఇందులో బహుళ ఎత్తైన సముదాయాలు మరియు నివాస టౌన్ షిప్‌లు ఏర్పడ్డాయి అయినప్పటికీ, డీలిమిటేషన్లో పెరిగిన జనాభాకు దామాషా ప్రకారం, పరిపాలనా సౌలభ్యం కొరకు మణికొండలో కనీసం 4 వార్డులు ఏర్పరచకుండా కేవలం 2 వార్డులు ఏర్పరచడం దుర్భరమని ప్రతిపాదన రాజ్యాంగ 73వ మరియు 74వ సవరణల ఉల్లంఘన చేస్తూ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 కింద చట్టపరమైన సెక్షన్ 3 %డ% సెక్షన్ 4 విధానాలను అనుసరించకుండా విలీన ప్రక్రియ చేపట్టడం జరిగినది. స్థానిక ప్రజాభిప్రయ సేకరణ గావిస్తూ అర్థవంతమైన ప్రజా సంప్రదింపులు నిర్వహించండని. తుది వార్డు నిర్మాణం జనాభా పెరుగుదల, పరిపాలనా సామర్థ్యం మరియు వికేంద్రీకరణ సూత్రాలను ప్రతిబింబిస్తుందని నిర్ధారించుకోండి. ఈ విషయంలో మీ జోక్యం న్యాయబద్ధత, పారదర్శకత మరియు సమర్థవంతమైన స్థానిక పాలనను నిర్ధారిస్తుంది. పైన పేర్కొన్న అన్ని వివరణల దృష్ట్యా మణికొండ / నెక్నాంపూర్ యొక్క డీలిమిటేషన్ వార్డులను పునఃపరిశీలించాలని సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్ మొహమ్మద్, భాను చందర్, ఆశ్ఫాక్ అలీ తది తరులు డిమాండ్ చేస్తూ అభ్యంతర పత్రాలు అందజేయడం జరిగినది.

# గ్రామాలలో పోటాపోటీగా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 11 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా: రెండో విడత అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని, వివిధ గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల్లో, పోటా పోటీగా, వారి వారికి మద్దతుగా మహిళలు, పురుషులు,వేరువేరుగా ఇంటింటా తిరిగి, అభ్యర్థులు ప్రచారాలు నిర్వహించి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజలకు తెలియజేస్తూ, తమను గెలిపించాలని, ఎవరికి వారే ప్రచారం చేస్తున్నారు, కొన్ని గ్రామాలలో పోటీ అభ్యర్థులు, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంకాలం భోజనం ఏర్పాటు చేసి,ఓటర్లను అకర్షించుకోవడానికి, ప్రయత్నాలు చేస్తున్నారు, వార్డు మెంబర్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, వార్డు మెంబర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఎవరికి వారు ప్రచారాలు నిర్వహించుకుంటున్నారు, కొన్ని గ్రామాల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు, నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వల్ల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రచారాలు నిర్వహిస్తున్నారు, గ్రామాలలో పోటీ అభ్యర్థులు, పార్టీల పేరును కాకుండా, వారి వారి మంచితనాన్ని గుర్తించి, సర్పంచ్ గా గెలిపించాలని, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజలకు హామీలు ఇస్తున్నారు.....

# ప్రాతినిధ్య సంఘాల వైఫల్యమే మెడికల్ బోర్డు నిలిపివేత

## హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ హైమద్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 11**సింగరేణి ప్రాతినిధ్యం సంఘం వైఫల్యం వల్లనే మెడికల్ బోర్డు నిలిచిపోయిందని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. గురువారం పట్టణంలో నిత్యం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సింగరేణి సంస్థ నేడు నూతన గనులు ప్రారంభించడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. గత పది నెలల నుండి అరకొరగా కొనసాగుతున్న మెడికల్ ఇన్వాల్యుయేషన్ సైతం నిలిచిపోయిందన్నారు. ఈ సమస్య పైన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యానికి తాబేదారులుగా మారి కార్మిక వర్గానికి తీరని ద్రోహం తలపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఒక్కటంటే ఒక్క గని కూడా ప్రారంభించకుండా ఉన్న భూగర్భగనులను మూసేస్తూ ఓపెన్ కాస్టులుగా మారుస్తుందన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే సింగరేణి చరిత్ర పుటల నుండి కనుమరుగయ్యే పరిస్థితులు దాపురిస్తాయని ఇంతకాలం మెడికల్ బోర్డు ద్వారా ఉద్యోగాలు పొందిన యువ కార్మికులు ఈ విషయాలను గమనించి యాజమాన్యం అవలంబిస్తున్న తప్పుడు విధానాలను వ్యతిరేకించడంతోపాటు దీర్ఘకాలిక ఉద్యమానికి సిద్ధం కావలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సింగరేణికి ప్రమాదం పొంచి ఉందని కార్మిక సంఘాలన్నీ ఐక్య ఉద్యమానికి సిద్ధం కావాలని హెచ్ఎంఎస్ విప్లవ కార్మిక సంఘాలతో కలుపుకొని సంఘటిత ఉద్యమాలను కొనసాగిస్తుందని సింగరేణి పరిరక్షణ కోసం యువ కార్మికులంతా వాస్తవాలను గ్రహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ఉద్యమానికి సిద్ధం కావాలని పేర్కొన్నారు. అంతే కాకుండా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగుస్తున్నందున వెంటనే యాజమాన్యం ఎన్నికల నిర్వహణకు ఆదేశాలు ఇవ్వాలని ఇప్పటికే లేబర్ ఆఫీసర్లు ఈ విషయంపై యాజమాన్యానికి లేఖలు కూడా రాయడం జరిగిందని ఆయన అన్నారు ఓపెన్ కాస్ట్ ల వల్ల ఈ ప్రాంత వ్యవసాయం దెబ్బతింటుందని ఉద్యోగాలు దక్కవని ప్రైవేటు కార్మికులను కొనసాగిస్తూ కోట్లాది రూపాయల అవినీతిని సింగరేణి యాజమాన్యం పెంచి పోషిస్తున్నదని గతంలో సింగరేణి అధికారులు అవినీతికి పాల్పడిన సంఘటనలు ఉండేవి కావని నేడు మాత్రం కోట్ల రూపాయల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వీటన్నింటిని వ్యతిరేకిస్తూ సింగరేణి భవిష్యత్తు పెరగాలంటే ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కాలంటే యువ కార్మికులంతా పరిణామాలు అన్నింటిని మననం చేసుకుంటూ ముందుకు సాగాలని ఈరోజు మీరు సింగరేణి ఉద్యోగం చేయగలుతున్నారంటే గతంలో కార్మిక వర్గ హక్కుల కోసం ఎంతోమంది త్యాగాలు చేసి పోరాడారు కాబట్టే సాధ్యమైందని ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులు ఏది అనుకుంటే అది అమలు చేస్తున్నప్పటికీ గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలతో పాటు కొంతమంది నాయకులు తానా అంటే తందానా అంటూ తలాడిస్తున్నారని సింగరేణికి పొంచి ఉన్న ప్రమాదం మాటల్లో చెప్పలేనిదని ఇదే స్ఫూర్తితో యువ కార్మికులంతా హెచ్ ఎం ఎస్ నాయకత్వంలో ముందుకొచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సింగరేణి యాజమాన్య విధానాలను వ్యతిరేకిస్తూ హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో పోరాడేందుకు ముందుకు రావాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిప్పారపు సారయ్య కేంద్ర కార్యదర్శి పార్వతి రాజిరెడ్డి ఉపాధ్యక్షులు జే శ్రీనివాస్ ఎర్ర శ్రీనివాసరెడ్డి వెల్ది సుదర్శన్ ఎస్ భువనచంద్ర బి విజయ్ కుమార్ మహేందర్ శ్రీనివాస్ దుర్గం లక్ష్మణ్ తోపాటు యువ కార్మికులు పాల్గొన్నారు.



# కొంషట్ పల్లి సర్పంచ్ అభ్యర్థిని ఆశీర్వదించండి

## అభివృద్ధి చేసి చూపిస్తా, మన్నే సుధాకర్




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్,11(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా :**మర్పల్లి /మండల పరిధిలోని కొంషట్ పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న మన్నె సుధాకర్ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు, రోజురోజుకు పెరుగుతున్న కారు జోరు మా గ్రామంలోని ప్రతి చెల్లి పెళ్లి కానుకగా 10, 116 కానుక పెద్దన్నయ్యగా ఇస్తానని సర్పంచ్ అభ్యర్థి మన్నె సుధాకర్ తెలిపారు, గ్రామంలో చనిపోయిన కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థికంగా 5011 రూపాయలు సహాయం చేస్తానని తెలిపారు తాగునీరు, రోడ్లు పారిశుధ్యం వీధి దీపాలు డ్రైనేజీ సిసి రోడ్లుగ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో నా వంతు కృషి చేస్తానని సభముఖంగా గ్రామ ప్రజలకు తెలియపరుస్తా ఉన్నాను. అన్ని వర్గాల ప్రజలు మమేకమై భ్రమరతం పడుతూ ఆహ్వానిస్తున్నరని తెలిపారు అదేవిధంగాప్రజలు అందరూమమేకమై ప్రచార కార్యక్రమానికి ఉత్సాహం చూపుతున్నట్లు అన్ని వర్గాల వారూ బ్రహ్మరథం పడుతున్నట్లు తెలిపారుగెలుపు పక్కగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు నేను చేసిన సేవ కార్యక్రమాలు గ్రామ ప్రజలు గుర్తించి నాకు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నాయబ్ గౌడ్ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్ సర్పంచ్ అభ్యర్థి మన్నే సుధాకర్ సుధాకర్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యువకులు మహిళా సోదరులు ప్రచార కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొనాలని సర్పంచ్ అభ్యర్థిని మన్నే సుధాకర్, కత్తెర గుర్తుకు ఓటు వేసిభారీ మెజార్టీ గెలిపించాలని తెలిపారు.

# 30 కుటుంబాలు టిడిపిలో చేరిక

బద్వేలు వైఎస్ఆర్సిపి పార్టీలో నుండి టీడీపీ లో చేరిన బద్వేలు మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే వి సుబ్బారావు ×కె,వి సుబ్బారావుకు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బద్వేలు టిడిపి ఇన్చార్జి లతేష్ రెడ్డి కె.వి సుబ్బారావు తో పాటు 30 కుటుంబాలు టిడిపిలోకి చేరిక×పలువురికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి నాయకులు

# ప్రగతిపథంలో షెట్ పల్లి గ్రామ పంచాయతీ ముందడుగు

## కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన తాజా మాజీ సర్పంచ్ మేడి రవి

## సర్పంచ్ అభ్యర్థిగా బరిలో తన సతీమణి మేడి ధనలక్ష్మి












**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 11:**తాను పుట్టిన ఊరికి సేవ చేయాలని తలచాడు. దానికి రాజకీయమే వేదికగా మలుచుకున్నాడు. ఎంపీటీసీ గా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి విజయాన్ని అందుకొని ముందుకు సాగాడు. అతనే మేడి రవి మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ పరిధిలో గల జైపూర్ మండలంలోని షెట్ పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ... గత ఎన్నికల్లో షెట్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జనరల్ స్థానం కాగా సర్పంచ్ గా పోటీ చేయగా అన్ని వర్గాల ప్రజలు అండగా నిలిచి అక్కున చేర్చుకోగా అత్యధిక మెజార్టీతో గెలిచి తన సత్తా చాటాడు. తాను కంకణ బద్ధుడై ఉన్న ఊరు అభివృద్ధి కోసం నిరంతరం తపించాడు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి నడుం కట్టి గ్రామానికి కావల్సిన మౌళిక సదుపాయాలు కల్పనకు శ్రీకారం చుట్టారు. అప్పటి ప్రభుత్వ విఫ్, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బాల్క సుమన్ సహకారం, సింగరేణి యాజమాన్యం సహకారంతో దాదాపు 3 కోట్ల రూపాయల నిధుల వరద పారించి గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఔరా అనిపించుకున్నాడు. ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలిచాడు. ఈయన హయాంలోనే స్వంత నిధులతో తెలంగాణ తల్లి విగ్రహం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, గ్రామ ముఖ ద్వారం, 22 లక్షలతో పీ. హెచ్. సి సెంటర్ నిర్మాణం, గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బందికి 20 లక్షల వ్యక్తి గత భీమా, ఓపెన్ జిమ్, వైకుంఠ దామం, ప్రకృతి వనం, భీరన్న దేవాలయం, క్రీడా ప్రాంగణం, 18 లక్షలతో గ్రామంలో సమ్మక్క సారలమ్మ భవనం నిర్మాణం, గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇంటింటికి నల్లా నీరు, పెన్షన్లు, భక్తుల సౌకర్యార్థం గోదావరి నదికి రోడ్డు సౌకర్యం గోదావరిలో మెట్లు ఏర్పాటు, 24 లక్షలతో పిల్ల కాలువపై వంతెన నిర్మాణం 18 లక్షలతో కట్ట కాలువ నిర్మాణం చేపట్టాడు. రామాలయం అభివృద్ధికి 1.50 లక్షలతో షెడ్డు నిర్మించాడు. ఆయా సెంటర్ లలో హై మాస్ లైట్లను ఏర్పాటు చేయించారు. గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను పెద్ద కొడుకులా అండగా ఉంటాడు. ప్రతి రోజు ఉదయం గ్రామంలో కాలి నడకతో మార్నింగ్ వాక్ చేస్తూ సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తారు. గ్రామంలో జరిగే శుభకార్యాలకు, అశుభ కార్యాలకు అండగా ఉంటూ ముందు వరుసలో నిలుస్తారు. కరోనా సమయంలో ఎందరికో అండగా నిలిచారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ అందరితో సత్సంబంధాలు కొనసాగించే మేడి రవి హయంలో షెట్ పల్లి గ్రామం అభివృద్ధి అద్భుతం అని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.

మళ్ళీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి

సర్పంచ్ అభ్యర్థి మేడి ధనలక్ష్మి – రవి

గడిచిన ఐదేళ్ల కాలంలో గ్రామ పంచాయతీకి సర్పంచ్ గా పనిచేసిన తన భర్త మేడి రవి దాదాపు మూడు కోట్ల రూపాయలతో గ్రామాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చాడని మరోసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్నీ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సాయశక్తుల కృషి చేస్తానని ఆమె తెలిపారు. యువతకి ఉపాధి అవకాశాలను కల్పించడం, మహిళ సాధికారత, అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానని షేట్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మేడి ధనలక్ష్మి రవి పేర్కొన్నారు.

# కొత్లాపూర్ తోపుగొండ సుగుణమ్మ రాయిరెడ్డిని ఆశీర్వదించండి




**వికారాబాద్,నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 11 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం కొత్లాపూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తోపుగొండ సుగుణమ్మ రాయిరెడ్డిని కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి గ్రామాల సంక్షేమం సాధ్యమని తెలిపారు మాకు ఒకసారి అవకాశం ఇవ్వండి ఓటేసి గెలిపించే బాధ్యత మీది గ్రామాన్ని విద్య వైద్య ఆరోగ్యపరంగా గ్రామ అభివృద్ధికైఅనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి తీసుకువచ్చి గ్రామ అభివృద్ధి చేసే బాధ్యత మాది అని సభాముఖంగా ప్రజలకు తెలియపరుస్తున్నానని మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకువేసి గెలిపించాలని రాయిరెడ్డి తెలిపారు

# హైదరాబాద్ రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ఈనెల 17న శీతాకాల విడిదికి హైదరాబాద్

## రాష్ట్రపతి రాక నేపథ్యంలో జిల్లాలోని అధికారులతో కలెక్టర్ సమీక్ష

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 11:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికై ఈనెల 17, న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లాలోని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయా శాఖల అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.

రాష్ట్రపతి రాక నేపథ్యంలో జిల్లాలోని ఆయా శాఖల అధికారులతో గురువారం జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికి హైదరాబాద్ కి రానున్నారని తెలిపారు. రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జిల్లాలోని హకీంపేట ఎయిర్పోర్టుకు ముందుగా చేరుకొంటారని అక్కడ నుంచి బొల్లారంకు రోడ్డు మార్గం ద్వారా వెళ్తారని కలెక్టర్ అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో హకీంపేట ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి శీతాకాల విడిదికి వస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే తిరిగి వెళ్ళే వరకు అప్రమత్తంగా ఉండాలని సమీక్ష సమావేశంలో కలెక్టర్ అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు చేశారు.

ఈ సందర్భంగా ఎయిర్ పోర్టులో జిల్లా అటవీ శాఖ అధికారి ఆధ్వర్యంలో మంచి మొక్కలు, ప్లాంటేషన్ చేయడంతో పాటు రాష్ట్రపతి వెళ్ళే సమయంలో రోడ్లకు ఇరువైపులా అందమైన మొక్కలను ఉంచాలని ఈ విషయంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఎయిర్పోర్టుతో పాటు ఆయా ప్రాంతాల్లో అవసరమైన చోట మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో పాటు అవసరమైన మందులు, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరికి తెలిపారు. రాష్ట్రపతి హకీంపేట ఎయిర్ పోర్టు నుంచి బొల్లారం వెళ్ళే రహదారిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుంతలను పూడ్చివేయడం, కొత్తగా రోడ్డు వేయడం చేయాలని ప్రయాణం ఇబ్బందులు లేకుండా జరిగేలా చర్యలు చేపట్టాలని రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ మూర్తి కు కలెక్టర్ సూచించారు. హకీంపేట ఎయిర్పోర్టుకు రాష్ట్రపతి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్ళేంత వరకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అందు కోసం ముందస్తుగా అవసరమైన సిబ్బందితో పాటు జనరేటర్ను కూడా అందుబాటులో ఉంచుకోవాలని ట్రాన్స్కో ఎస్ఈకి సూచించారు.



హకీంపేట ఎయిర్పోర్టు నుంచి రోడ్డు మార్గాన రాష్ట్రపతి బయలుదేరి వెళ్ళే సమయంలో అవసరమైన బందోబస్తు కల్పించడంతో పాటు ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని పోలీసు అధికారులకు వివరించారు. అలాగే ఎయిర్ పోర్టులో అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలని ఫైర్ ఆఫీసర్ ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎయిర్పోర్టుతో పాటు రాష్ట్రపతి వెళ్ళే మార్గంలో అవసరమైన శానిటేషన్ను సంబంధిత మున్సిపల్ కమిషనర్లు చూసుకోవాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసమూర్తి, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీధర్, ట్రాఫిక్ ఎసిపి వెంకట్ రెడ్డి, అటవీ శాఖ అధికారి వేణు మాధవ్, ఫైర్ అధికారి జయకృష్ణ, అల్వాల్ ఎస్హెచ్ఓ ప్రశాంత్, ఫుడ్ సేఫ్టీ అధికారి నిలీష, తూంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి, శామీర్ పేట్ తహసీల్దార్ సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడత పోలింగ్ శాతం 79.57.

## మొత్తం ఓట్లు 1,11,148. పోలైన ఓట్లు 88,442.



**వేములవాడ టౌన్,(ప్రజాబలం),** గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ శాతం 79.57 నమోదు అయింది. చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండలాలలో గురువారం పోలింగ్ నిర్వహించారు. ఐదు మండలాలలో కలిపి మొత్తం ఓట్లు 1,11,148 ఉండగా, 88,442 ఓట్లు పోలయినాయి. మధ్యాహ్నం ఒంటిగంట వరకు 79.57 శాతం పోలింగ్ నమోదయింది.

మండలాల వారిగా ఓటర్ల, నమోదు అయిన పోలింగ్ శాతం.

వేములవాడ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 18,825 మంది ఉండగా, 15,525 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.47 శాతం ఓటు నమోదు అయింది.

కొనరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 34,641 మంది ఉండగా, 28,420 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.04 శాతం ఓటు నమోదు అయింది.

చందుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 28,094 మంది ఉండగా, 21,823 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.68 శాతం ఓటు నమోదు అయింది.

వేములవాడ అర్బన్ మండలంలో మొత్తం ఓటర్లు 18,492 మంది ఉండగా, 14,687 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.42 శాతం ఓటు నమోదు అయింది.

రుద్రంగి మండలంలో మొత్తం ఓటర్లు 11,096 మంది ఉండగా, 7,987 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 71.98 శాతం ఓటు నమోదు అయింది.

## స్థానిక సంస్థల ఎన్నికలలో వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హవా.

### ప్రజాపాలనకు పట్టం కట్టిన ప్రజలు, హస్త గతమైన పల్లెలు.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇతర ప్రతిపక్ష పార్టీలు అందుకోలేనంత ఎత్తులో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. వేములవాడ రూరల్ మరియు అర్బన్ మండలంలో పూర్తి ఆధిపత్యాన్ని కాంగ్రెస్ పార్టీ కొనసాగించింది. వేములవాడ రూరల్ మండలంలో వెంకటం పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవునూరు లక్ష్మి విజయం సాధించింది. జయవరం గ్రామంలో ఎంద్ర్యాల ప్రసాద్ కాంగ్రెస్ అభ్యర్థి 49 ఓట్ల మెజార్టీతో సర్పంచ్ %ష% గెల్పొందారు. నాగయ్య పల్లి సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతపండు మల్లేశం గెలుపొంది నాడు. బాలరాజు పల్లె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ గా నేదూరి ప్రేమలత గెలుపొందినది. లింగంపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ తిరుపతిరెడ్డి గెలుపొంది నాడు. అచ్చన్న పల్లె గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నమిలకొండ శంకర్ భారీ మెజార్టీతో గెలిచినాడు. నమిలి గుండుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా వేముల సతీష్ రెడ్డి గెలుపొంది నాడు. మల్లారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సంఘం అర్పితబివీరారెడ్డి గెలుపొందినాడ వట్టెంల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ వేములవాడ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్ గెలుపొంది నాడు. చెక్కపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా అడ్డిక లక్ష్మి-శ్రీనివాస్ గెలుపొందినారు. తురక కాశీనగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి షాదుల్లా 112 ఓట్ల మెజార్టీతో గెలిచినాడు. వేములవాడ అర్బన్ మండలం గుర్రం వానిపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాలి స్వాతి గెలిచింది. అర్బన్ మండలం, కొడుముంజ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కదిరే రాజ్ కుమార్ విజయం సాధించాడు. వేములవాడ అర్బన్ మండలం షాబాష్ పల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్న బోయిన తిరుపతి యాదవ్ (ఏటి యాదవ్) గెలుపొంది నాడు. అర్బన్ మండలం ఆరేపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇటిక్యాల రాజు 72 మెజారిటీతో గెలుపొంది నాడు. అర్బన్ మండలం అనుపురం గ్రామ సర్పంచ్గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేర్ల రాజేశ్వరి బిమల్లేశం గెలుపొందినారు. అర్బన్ మండలం రుద్రవరం గ్రామ సర్పంచ్గా బీఆర్ఎస్ అభ్యర్థి ఊరడి రాజిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన్నాడు. వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామం బిజెపి బలపరిచిన అభ్యర్థి సండే సారి సౌజన్య బిమల్లికార్జున్ గెలుపొందినారు. ఎదురుగట్ల గ్రామ సర్పంచిగా బిజెపి పార్టీ అభ్యర్థి కడారి సంధ్యబితిరుపతి గెలుపొందినారు. వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇల్లందుల లాస్యబిప్రణీత్ గెలుపొందినారు. వేములవాడ అర్బన్ మండలం సంకపల్లి గ్రామ సర్పంచ్గా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రెడ్డి వేణి పరుశురాములు ఘన విజయం సాధించారు. అర్బన్ మండలం మారుపాక గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా దొబ్బల మల్లేశం గెలుపొందాడు. చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిరణ్మయి బి మధు ఘనవిజయం సాధించారు. వేములవాడ రూరల్ మండలం మేజర్ గ్రామపంచాయతీ నూకలమర్రి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జుట్టు నరేష్ భారీ మెజార్టీతో విజయం సాధించాడు. వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామ సర్పంచ్ గా ముద్ద మహేష్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపొందించాడు. వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామ సర్పంచ్ గా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి జంకె మధు గెలుపొందినాడు.

## ఊపందుకున్న సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం

### చాప కింద నీరులా బిఆర్ఎస్ ప్రచారం

### గెలుస్తామన్న ధీమాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు







**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 11 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గం లోని పలు గ్రామాలలో రెండవ విడత ప్రాంతీయ సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది, మండల పరిధిలోని గ్రామాలలో, అధికార పార్టీ సర్పంచ్, అభ్యర్థులు మొదటినుంచి ప్రచారంలో ఊపందుకున్న, బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు, ఇప్పటికే మండలంలోని కొన్ని గ్రామాలో ఏకగ్రీవమైన సంగతి తెలిసిందే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు చాప కింద నీరులా వారి ప్రచారం విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు, పుల్కల్ మండల్ ఎస్, ఇటిక్యాల గ్రామంలోని, బిఆర్ఎస్ పార్టీ యువత బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కమ్మరి మౌనిక, ప్రచారం ఉపందుకుంది, అధికార పార్టీ అభ్యర్థికి ధీటుగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కమ్మరి మౌనిక గ్రామంలోని ప్రతి ఇంటిని స్త్రీలను కలుస్తూ, చాప కింద నీరులా ప్రచారం కొనసాగిస్తుంది, ఏది ఏమైనా రెండో విడత పోలింగ్ జరిగే వరకు వేచి చూడాల్సిందే ఎవరు గెలుపు అనేది

## దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూర కోటేష్

మంథని దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూర కోటేష్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కూర కోటేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మా గ్రామమైన లక్కే పూర్ గ్రామంలో ఎన్నికలలో భాగంగా మా గ్రామస్తులందరం కలిసికట్టుగా ఉండి గ్రామంలో ఎలాంటి గొడవలు రాకుండా సామరస్యంగా ఎన్నికలు నిర్వహించిన ఉద్దేశంతో ముందుకు వెళుతున్న తరుణంలో పక్క గ్రామానికి చెందిన పర్వతాలు యాదవ్ అనే వ్యక్తి మా గ్రామంలోకి అక్రమంగా ఎన్నికల అమలులో ఉండగా మా గ్రామంలో ఉన్న ప్రజలను ఓటర్లను మద్యం డబ్బులతో ప్రలోభ పెడుతుండగా మా గ్రామస్తులంతా మీ గ్రామంలో ఎన్నికల లేవు కదా మా గ్రామంలో ఎందుకు ఇలా ప్రజలను ప్రలోభ చేస్తున్నారని అడగగా తన నోటికి వచ్చిన బూతులు తిట్టడంతో అట్టి విషయాన్ని మా గ్రామస్తులు మాకు తెలపడంతో మేము సంఘటన స్థలానికి వెళ్లగా అక్కడే ఉన్న పర్వతాలు యాదవ్ మమ్ములను నోటికి వచ్చినట్టు తిట్టి కొట్టడం జరిగింది. దీంతో మేము తీవ్రంగా గాయపడి ఉన్నాము. అయినా తెల్లవారుజామున తోటకూర పల్లి గ్రామంలో ఉండే మా కుటుంబ సభ్యుడు కూర శంకర్ ని అతని కుమారుడిని పంచాయతీకి అని పిలిచి తీవ్రంగా కొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యి ప్రస్తుతం ఆస్పత్రిలో ఉన్నాడు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంథని సీఐ ఎస్ఐలు తోటగోపయ్యపల్లకి వెళ్లి సదరు వ్యక్తిని పోలీసులు తీసుకువస్తామనుకునే లోపు పోలీసుల పైకి దూసుగా ప్రవర్తిస్తూ గ్రామస్తులందరినీ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేపించడంతోపాటు పోలీసుల విధులకు ఆటంకం కలిగించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com